


సూర్య దినపత్రిక
www.suryaa.com
మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి
గురువారం 25 సెప్టెంబర్ 2025 పేజీలు 8


# పట్టుదలతో పని చేసేదే కాంగ్రెస్ ప్రభుత్వం

- ఈ ప్రాంత అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నాం. - ప్రతిపక్షాలు అసత్య ప్రచారాలు చేయడం మానుకోండి.
- కల్వకుర్తి, ఆమనగల్ మున్సిపాలిటీలకు 30 కోట్ల నిధులు మంజూరు.
- కల్వకుర్తికి 33/11 కెవి మూడు సబ్ స్టేషన్లు మంజూరు. - ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి.



**కల్వకుర్తి మేజర్ న్యూస్:** పట్టుదలతో పని చేసేదే కాంగ్రెస్ ప్రభుత్వమని స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. బుధవారం కల్వకుర్తి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి, విద్యా కమిషన్ మెంబర్ చారగొండ వెంకటేష్, టీ షార్ట్ సీఈవో వేణుగోపాల్ రెడ్డి, స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే మాట్లాడారు. నగర అభివృద్ధి సంస్థ నుండి కల్వకుర్తి మున్సిపాలిటీకి 15 కోట్లు, ఆమనగల్ మున్సిపాలిటీకి 15 కోట్లు నిధులు మంజూరైనట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు, కల్వకుర్తి ప్రాంతం గతంలో అభివృద్ధి చెంది ఉంటే ఇప్పుడు అంతా ఇబ్బంది ఉండేది కాదని ఎమ్మెల్యే పేర్కొన్నారు, రాష్ట్రం అప్పుల్లో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి కోసం కోట్ల రూపాయల నిధులు మంజూరు చేస్తుంటే మేమే మంజూరు చేశామని చెప్పుకోవడం ప్రతిపక్షాలకు సిగ్గుచేటు అని మండిపడ్డారు, ఇటీవల మంత్రులచే 80 కోట్ల వరకు వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశామని దాదాపు 30 కోట్ల వరకు పనులు పూర్తయినట్లు ఎమ్మెల్యే స్పష్టం చేశారు, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఈ ప్రాంత అభివృద్ధిపై ఏది అడిగినా కాదనకుండా నిధులు మంజూరు చేస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు, ఈ ప్రాంత అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నామని, సోషల్ మీడియాలో రెచ్చగొట్టే విధంగా ప్రతిపక్ష నాయకులు అడ్డగోలుగా మాట్లాడడం మానుకొని అభివృద్ధికి సహకరించాలని ఎమ్మెల్యే హితువు పలికారు. కల్వకుర్తి మండలంలోని జీడిపల్లి 33/11 కెవి సబ్ స్టేషన్ కు మూడు కోట్ల 90 లక్షలు, సిలార్ పల్లికి 33/11 కెవి సబ్ స్టేషన్ కు మూడు కోట్ల 94 లక్షలు, తిమ్మరాసి పల్లి 33/11 కెవి సబ్ స్టేషన్ కు మూడు కోట్ల 70 లక్షల ఇరవై మూడు వేల రూపాయల నిధులు మంజూరైనట్లు ఎమ్మెల్యే తెలిపారు, దసరా తర్వాత కల్వకుర్తి పట్టణంలో 40 కోట్లతో ఏ టి సి సెంటర్ ను ప్రారంభిస్తున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. అదేవిధంగా రైతులకు అన్యాయం జరగకుండా మేలు జరిగే విధంగా ట్రిబుల్ ఆర్ రోడ్డు వేసేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు, రహదారులతోనే ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని ప్రజలు గమనించాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు, అనంతరం ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి మాట్లాడుతూ పది సంవత్సరాల్లో చెయ్యని నాగర్ కర్నూల్ అభివృద్ధి 19 నెలల్లో చేశామని ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి తెలిపారు, విద్యా, వైద్యం, వ్యవసాయంపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి తెలిపారు, ప్రజల నమ్మకాన్ని పోగొట్టకుండా పనిచేస్తున్నామని తెలిపారు, యూరియా కొరత ఎక్కడ లేదని గతంలో కంటే ఈ ఏడాది ఎక్కువ యూరియా అందజేసినట్లు తెలిపారు, యూరియా సరఫరా ఇతర దేశాల నుండి వస్తుందని, కేంద్ర పరిధిలో ఉంటుందన్నారు, కావలసినంత యూరియా వస్తుందని రైతులు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు, రానున్న కాలంలో యూరియా కొరత లేకుండా ప్రభుత్వము పకడ్బందీగా చర్యలు తీసుకుంటుందన్నారు, అనంతరం విద్యా కమిషన్ మెంబర్ చారగొండ వెంకటేష్ మాట్లాడుతూ రాక్షస పాలన కుటుంబ పాలన నుండి విముక్తి పొందామని ప్రజా పాలనలో రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు, విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు వచ్చాయని తెలిపారు, గతంలో విద్య భ్రష్టు పట్టిందని ఇప్పుడు విద్యపై ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి పెట్టారని 15 రోజులకు ఒకసారి అధికారులతో సీఎం రివ్యూ పెడుతున్నారన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక 11వేల ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేశామని తెలిపారు, విద్యార్థులు ఒకే చోట చదివేందుకు యంగ్ ఇండియా ఇంటిగ్రేట్ స్కూలు అందుబాటులోకి వస్తున్నాయన్నారు. ఈ సమావేశంలో టీ షార్ట్ సీఈఓ వేణుగోపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, కమిషనర్ మహమ్మద్ షేక్, ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు జిల్లెల్ల రాములు, మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, మార్కెట్ డైరెక్టర్లు రమాకాత్ రెడ్డి, కొండల్, మసూద్, మాజీ కౌన్సిలర్ ఎజాస్, కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి చంద్రకాంత్ రెడ్డి, మైనార్టీ నాయకురాలు రేష్మ బేగం, తదితరులు ఉన్నారు.

# గ్రామీణ రెవిన్యూ వ్యవస్థకు పునరుజ్జీవన

- కొత్త గ్రామ పాలన అధికారుల శిక్షణ మరియు అవగాహన,
- ప్రజలకు సులభ, వేగవంతమైన సేవలు అందించాలి,
- జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,



**నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్:** ప్రజలకు ప్రభుత్వానికి వారధిల గ్రామ పాలన అధికారులు లైసెన్స్ సర్వేయర్లు పాత్ర పోషించాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లో రెవిన్యూ వ్యవస్థను పూర్వ వైభవానికి తీసుకురావాలని లక్ష్యంగా, ప్రతి రెవిన్యూ గ్రామంలో కొత్తగా నియమించిన గ్రామ పాలన అధికారులు మరియు లైసెన్స్ సర్వేయర్లు తమ విధుల పట్ల పూర్తి అవగాహనతో ఉండి, తమ పరిధిలోని రెవిన్యూ వ్యవహారాలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ, ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరించాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆదేశించారు. బుధవారం నాగర్ కర్నూల్ కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జిల్లాలో నూతనంగా రాష్ట్ర ప్రభుత్వం నియమించిన గ్రామ పాలన అధికారులు, లైసెన్స్ సర్వేయర్ లతో రెవిన్యూ అంశాలపై అదనపు కలెక్టర్ పి అమరేందర్ తో కలిసి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సమావేశం నిర్వహించారు. రెవెన్యూ వ్యవస్థపై ప్రజలకు నమ్మకాన్ని విశ్వాసాన్ని పెంచుతూ పనిచేయాలని, రెవిన్యూ అధికారులు గ్రామస్థాయి నుంచే అవినీతి రహితంగా, పారదర్శకంగా పనిచేయాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జీపీఓలు మరియు లైసెన్స్ సర్వేయర్లు గ్రామీణ స్థాయిలో ప్రజలకు మరియు రైతులకు అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందించాలని, రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన భూభారతి చట్టాన్ని అమలు చేయడానికి ప్రతి గ్రామానికి అధికారులు నియమించబడినట్లు తెలిపారు. రెవిన్యూ రికార్డుల నిర్వహణపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ప్రజల భూ హక్కులు, భూసరిహద్దుల పరిరక్షణలో ముఖ్యమైన పాత్ర పోషించాలని చెప్పారు. ప్రజలకు సులభంగా, వేగంగా సేవలు అందించే విధంగా గ్రామ స్థాయిలో రెవిన్యూ వ్యవస్థను నడిపించాలని సూచించారు. గ్రామ స్థాయి రెవిన్యూ వ్యవస్థను పునరుజ్జీవింపజేయడానికి జీపీఓలు మరియు సర్వేయర్లు అంకిత భావంతో, ప్రజలకు సేవా దృక్పథంతో పని చేయాలని, గ్రామీణ రెవిన్యూ వ్యవస్థకు వారు మూలస్తంభమని కలెక్టర్ స్పష్టం చేశారు. అంతకుముందు అదనపు కలెక్టర్ పి అమరేందర్ గ్రామ పాలన అధికారులు, లైసెన్స్ సర్వేయర్లు విధులు నిర్వహణ, రెవిన్యూ పరమైన అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో జిల్లా సర్వేయర్ నాగేందర్, జిల్లా పరిధిలోని రెవెన్యూ గ్రామాల గ్రామ పాలన అధికారులు, లైసెన్స్ సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

# నవరాత్రి పూజల్లో భాగంగా జోగులాంబ అమ్మవారి సేవలో.. డీకే.అరుణ దంపతులు



**అలంపూర్ మేజర్ న్యూస్ :** నవరాత్రి వేడుకల్లో భాగంగా బుధవారం జోగులాంబ క్షేత్రంలో ఎంపీ %ణిఎ%. అరుణమ్మ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాదర స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసిన ఆలయ %జుశీ% దీప్తి రెడ్డి, ఆలయ అధికారులు అర్చకులు అమ్మవారి తీర్థ ప్రసాదాలు ఆశీర్వచనాలు అందజేశారు. ఉమ్మడి పాలమూరు జిల్లా ప్రజలందరూ సుభిక్షంగా, సుఖశాంతులతో ఉండేలా దీవించాలని కోరారు. ఈ సందర్భంగా అరుణమ్మ మాట్లాడుతూ ఆలయ పరిసరాల అభివృద్ధికి సంబంధించి ఇప్పటికే పురావస్తుశాఖ అధికారులకు ప్రతిపాదనలు చేసాం. ఇప్పటికే కేంద్రప్రభుత్వం ద్వారా ప్రసాద్ స్కీం కింద నిధులు మంజూరు అయ్యాయి అన్నారు. జోగులాంబ టెంపుల్ దర్శనానికి వచ్చిన ఎంపీ అరుణమ్మకు ఆలయ ఆర్చకులు ఆధ్వర్యంలో ఎంపీ అరుణమ్మ కు వినతులు అందజేశారు. ఆలయ పరిసరాల గుండా నడిచే ఒక రైలుకు జోగులాంబ ఎక్స్ప్రెస్ పేరు పెట్టాలని కోరారు. ఆ జోగులాంబ అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, దేశ ప్రధాని నరేంద్ర మోడీ గారిపై అమ్మవారి ఆశీస్సులు ఉండాలని, కోరారు. ఈ శక్తిపీఠం అభివృద్ధికి ఇప్పటికే కేంద్రం నిధులు మంజూరు చేసింది పనులు పెండింగ్ లో ఎందుకున్నాయి? ఎందుకు నిధులు పెండింగ్ లో ఉన్నాయో టూరిజం, దేవాదాయ శాఖ అధికారులు దృష్టి సారించాలి అన్నారు. కేంద్రం నుంచి రావాల్సిన నిధుల కోసం నావంతు కృషి చేస్తా అని అన్నారు.

# యూరియాను అన్ని మండలాలకు సరఫరా చేయాలి

## - జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** జిల్లాకు వచ్చిన యూరియా స్టాక్ ను అన్ని మండలాలకు సరఫరా చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి వ్యవసాయ అధికారులను ఆదేశించారు బుధవారం జడ్చర్ల రైల్వేస్టేషన్ గూడ్స్ గోడౌన్ కు వచ్చిన యూరియా రేక్ లను కలెక్టర్ విజయేందిర బోయి,రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ లు పరిశీలించారు. జిల్లాకు 529 మెట్రిక్ టన్నుల యూరియా వచ్చిందని,రైతులకు ఇబ్బంది లేకుండా డీలర్ ల ద్వారా సరఫరా చేయాలని సూచించారు..మంగళవారం వచ్చిన 786 మెట్రిక్ టన్నుల యూరియాను జిల్లాలో అన్ని మండలాలలో పంపిణీ చేసినట్లు,రెండు రోజులుగా 1315 మెట్రిక్ టన్నుల యూరియా పంపిణీ చేసినట్లు కలెక్టర్ తెలిపారు ఇంకా 1500 మెట్రిక్ టన్నుల యూరియా జిల్లా కు 4,5 రోజుల్లో రానుందని, .రైతులు ఎటువంటి ఆందోళన చెందవద్దని,స్టాక్ వచ్చిన విధంగా ఎప్పటి కప్పుడు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
గురువారం
25 సెప్టెంబర్ 2025

## పలు రైస్ మిల్లులను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్.



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** పౌర సరఫరాల శాఖ, అదనపు కలెక్టర్ శ్రీ ఖీమ్యా నాయక్ బుధవారం రోజు శ్రీరంగపూర్ మండలంలో పలు రైస్ మిల్లులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ 2024-2025 మరియు రబీ 2024-2025 సీజన్లకు సంబంధించిన కస్టమ్ మిల్లింగ్ రైస్ డెలివరీని వెంటనే పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ మిల్లుల యజమానులను ఆదేశించారు. అల్ అజీజ్ (నాగరాల) రైస్ మిల్లు, లక్ష్మీ వారాహి రైస్ మిల్లు, లక్ష్మీ నరసింహ రైస్ మిల్లులను ఆయన పరిశీలించారు. అనంతరం మిల్లులలో నిల్వ ఉన్న వేలం ధాన్యం వివరాలను తనిఖీ చేశారు. మిల్లు యజమానులతో మాట్లాడిన అదనపు కలెక్టర్, ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా సీఎంఆర్ డెలివరీ పూర్తి చేయాలని, లేనిపక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతుల నుండి సేకరించిన ధాన్యాన్ని సకాలంలో మిల్లింగ్ చేసి, ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాల ప్రకారం సీఎంఆర్‌ను పౌర సరఫరాల సంస్థకు అప్పగించాలని ఆదేశించారు. ఈ తనిఖీలు సీఎంఆర్ డెలివరీ ప్రక్రియలో జాప్యాన్ని నివారించడానికి మరియు రైతుల ప్రయోజనాలను కాపాడటానికి ఉద్దేశించబడ్డాయని ఆయన తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవడానికి మిల్లర్లు సహకరించాలని ఆయన కోరారు. ఈ తనిఖీ కార్యక్రమంలో జిల్లా మేనేజర్ ( సి ఎస్) జగన్ మోహన్, డి సి ఎస్ ఓ కాశీ విశ్వనాథ్, ఎమ్మార్వో ఆర్ రాజు, ఆర్ ఐ రాధాకృష్ణ, డిటి ఎన్ఫోర్స్మెంట్ అధికారులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ విగ్రహావిష్కరణకు ఆహ్వానం



**గద్వాల టౌన్ మేజర్ న్యూస్:** ఇటిక్యాల మండలం ఉదండాపూర్ గ్రామంలో ఈ నెల 26న జరగబోయే చాకలి ఐలమ్మ నూతన విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి హాజరుకావాలని ఉదండాపూర్ గ్రామ కమిటీ సభ్యులు ఈరోజు నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కార్యాలయంలోని జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ కు ఆహ్వాన పత్రికను అందజేసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి నాయకులు మరియు చాకలి ఐలమ్మ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జోగులాంబ అమ్మవారికి భారీగా స్వర్ణ అలంకరణ సామాగ్రి బహుకరణ.



**అలంపూర్ మేజర్ న్యూస్ :** అలంపూర్ క్షేత్రాన వెలసిన ఐదవ శక్తిపీఠం అయినటువంటి జోగులాంబ అమ్మవారిని హైదరాబాద్ వాస్తవ్యులు తీగల క్రాంతి రెడ్డి, లక్ష్మీ స్రవంతి దంపతులు జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం శ్రీ జోగులాంబ అమ్మవారికి బంగారు పూత తో కూడిన మకరతోరణము, పీఠమునకు తొడుగును బహూకరించారు. వీటి విలువ సుమారు రూ. 55 లక్షలు ఉంటుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి దీప్తి మరియు ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

## అన్నపూర్ణ దేవిగా భక్తులను దర్శనమిచ్చిన కాళికాదేవి



**ధరూర్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని శ్రీ కాళికాదేవి అమ్మవారి దేవాలయంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మూడవరోజు అన్నపూర్ణ దేవిగా భక్తులకు దర్శనం ఇచ్చారు. అమ్మవారికి వివిధ అలంకరణలతో పూజలు, కుంకుమార్చనలు నిర్వహిస్తున్నారు. ఆలయ అర్చకులు కిష్టా చారి ఆధ్వర్యంలో ప్రతిరోజు ఉదయం అభిషేకం పూజలు అలంకరణ కుంకుమార్చన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు భక్తులు దేవాలయానికి హాజరై నవరాత్రి ఉత్సవాలలో పాల్గొంటున్నారు.

## మూడోరోజు అన్నపూర్ణాదేవి అలంకరణ లో దుర్గా దేవి...



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** వనపర్తి పట్టణంలోని పాత బజార్ లో కొలువుదీరిన శ్రీశ్రీశ్రీ దక్షిణ కాళికాంబ సమేత కమటేశ్వర స్వామి దేవస్థానం వద్ద నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం మూడోరోజు అన్నపూర్ణాదేవి అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారికి భక్తులు, భవాని మాల దారణ గావించిన స్వాములు ప్రత్యేక పూజలు చేశారు. అన్నపూర్ణ అవతారంలో ఉన్న అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. మధ్యాహ్నం దాదాపు 600 మందికి పైగా భక్తులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ అమ్మవారి యొక్క మహిమలు మహిమానితమని, అమ్మవారిని కొలిచిన వారికి కోరిన కోర్కెలు తీరుతాయని విశ్వసించి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారని తెలిపారు. దాదాపుగా 30 మంది భవాని మాల స్వీకరించారు.

## పెబ్బేరు మున్సిపాలిటీ అభివృద్ధికి 15 కోట్ల మంజూరు



**పెబ్బేరు మేజర్ న్యూస్ :** పెబ్బేరు మున్సిపాలిటీ కి %+శీ =\ చీశీ% 254 ప్రకారం 15 కోట్లు నిధులను మంజూరు అయ్యావని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు కారుపాకుల వెంకట్ రాములు యాదవ్ తెలిపారు బుధవారం ప్రెస్ క్లబ్ లో ప్రెస్ మీట్ లో పట్టణ అధ్యక్షుడు. కారుపాకుల వెంకటరాములు యాదవ్ మాట్లాడుతూ మున్సిపాలిటీ ప్రజలకు నిధుల మంజూరుకు సహకరించిన అభివృద్ధి ప్రదాత తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఎమ్మెల్యే తూడిమెగా రెడ్డి దినదిన అభివృద్ధి చెందుతున్న పెబ్బేరు పట్టణంలో రూపురేఖలు మారనున్నాయి. సీసీ రోడ్ల .,డ్రైనేజీ ,పార్కుల నిర్మాణం మరియు కూడళ్ల అభివృద్ధి తో పాటు పట్టణాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధిపరిచేందుకు మున్సిపల్ నిధులను నుంచి 15 కోట్ల రూపాయలు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా ఈ నిధుల మంజూరీకి సహకరించిన ఇంచార్జ్ మంత్రి దామోదర రాజనర్సింహ .జిల్లా మంత్రి జూపల్లి కృష్ణారావు వాకిటి శ్రీహరి . నాగర్కర్నూల్ పార్లమెంటు సభ్యులు డాక్టర్ మల్లురవి గారికి, వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్, వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ఏద్దల విజయ వర్ధన్ రెడ్డి, నాయకులు గంధం రాజశేఖర్, సత్యనారాయణ, రామన్ గౌడ్, రంజిత్ కుమార్, జగదీశ్వర్ రెడ్డి, ధూపం సర్వేస్,దయాకర్ రెడ్డి, షకిల్,యుగంధర్ రెడ్డి, సునీల్, కుమార్, వీరస్వామి నాయుడు, రణధర్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అసంఘటిత కార్మికులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి



**వనపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని రాజాపేట గ్రామంలో భవన నిర్మాణ కార్మికులకు చట్టాలపై న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అన్-ఆర్గనైజ్డ్ సెక్టార్లో పనిచేసే కార్మికులు ప్రభుత్వం వద్ద నమోదు చేసుకోవడం వలన ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధి, ఆరోగ్య బీమా, ప్రమాద బీమా, పెన్షన్, విద్యా సహాయం, ప్రసవ సాయం, మరణ సహాయం వంటి పథకాలకు అర్హత పొందడానికి మరియు కార్మికుల హక్కుల రక్షణ కనీస వేతనం, సేఫ్టీ నిబంధనలు, లీగల్ హక్కులు పొందడానికి ప్రూఫ్‌గా ఉపయోగపడుతుందని. తెలియజేశారు. అదేవిధంగా ప్రభుత్వ ఐటిఐ కళాశాల విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సులో అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఏం రఘు మాట్లాడుతూ ఉచిత న్యాయ సలహాల కొరకు 15100 టోల్ ఫ్రీ నెంబర్ ను సంప్రదించవచ్చు అని తెలియజేశారు. మోటార్ వెహికల్ యాక్ట్, బాల్యవివాహాల నిషేధ చట్టం, బాల కార్మికుల నిర్మూల చట్టం మరియు పోక్సో చట్టాల గురించి తెలియజేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రధానోపాధ్యాయులు రమేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## భక్తులను ఆకట్టుకుంటున్న అన్నపూర్ణాదేవి అలంకారం



**కొత్తకోట రూరల్ మేజర్ న్యూస్:** కొత్తకోట పట్టణంలోని శ్రీ అంబా భవాని దేవాలయంలో నిర్వహిస్తున్న దేవి శరన్నవరాత్రులలో భాగంగా మూడవ రోజు అమ్మవారిని అన్నపూర్ణాదేవిగా అలంకరించి భక్తులకు దర్శనమిస్తున్నారు. తమిళనాడు నుండి వచ్చిన ప్రత్యేక కళాకారులచే అమ్మవారిని అన్నపూర్ణాదేవిగా అలంకరించారు. అన్నపూర్ణాదేవితో పాటుగా పరమేశ్వరుడి విగ్రహాన్ని కూడా ఏర్పాటు చేసి అమ్మవారు వడ్డించినట్టుగా పరమశివుడు తీసుకుని ఆరగిస్తున్నట్లు కదలాడే విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఇట్టి అలంకారం భక్తులను ఎంతగానో ఆకట్టుకుని పట్టణంలోని భక్తులందరూ ఆలయానికి చేరుకొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు.

## మదనాపురం మండల కేంద్రంలో వడ్డెర కాలనీలో దొంగతనం చేసిన దుండగులు



**మదనాపురం మేజర్ న్యూస్:** మదనాపురం గ్రామం మండల కేంద్రానికి చెందిన ఇరగాదిండ్ల రవి కిరణ్ తండ్రి పేరు చంద్రయ్య వయసు 29 సంవత్సరాలు కులం వడ్డెర వృత్తి వ్యాపారం అను అతను నిన్న అనగా తేదీ 23.09 2025 నాడు ఉదయం అందాల 10:45 గంటల సమయంలో పని నిమిత్తము మహబూబ్నగర్ వెళ్ళినాడు. ఇంటి వద్ద అతని తండ్రి చంద్రయ్య ఉన్నాడు. అయితే రాత్రి అందాజా 7గంటలకు చంద్రయ్య ఇంటికి తాళం వేసి డబుల్ బెడ్ రూమ్ లో ఉంటున్న తన పెద్ద కుమారుడు ఇంటికి వెళ్లి అక్కడనే రాత్రి ఉన్నాడు. తిరిగి ఈరోజు ఉదయము 6 గంటల సమయంలో ఇంటికి వచ్చి చూసుకోనుగా ఇంటి వేసిన తాళం పగులగొట్టబడి ఉంది ఇంట్లో బీరువా తెరుచుకుని ఉండి ఉండి బీరువాలో పెట్టిన రెండున్నార బంగారు వస్తువులు మరియు వెండి వస్తువులు మరియు 32, 500/-రూపాయలు ఎవరో గుర్తుతెలియని దొంగలు దొంగిలించుకొని పోయినారు అని ఫిర్యాదు రాగా కేసు నమోదు చేసుకొని విచారణలో భాగంగా క్లూస్ టీం మరియు డాగ్స్ స్క్వాడ్ ను పిలిపించి నేర స్థలం నుంచి వేలిముద్రలు సేకరించినైనది.

## అన్నపూర్ణ దేవిగా అమ్మవారి మహిమ. ఋనవరాత్రుల మూడవ రోజు వనపర్తి లో భక్తులకి భక్తిరసోత్సవం.



**వనపర్తి, మేజర్ న్యూస్:** దసరా నవరాత్రిఉత్సవాలలో భాగంగా బుధవారం మూడవ రోజు అమ్మవారు అన్నపూర్ణ దేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని కన్యాకాపరమేశ్వరి దేవాలయం, పాత బజార్ లోని శ్రీశ్రీశ్రీ దక్షిణ కాళికాంబ సమేత కమటేశ్వర స్వామి దేవస్థానంలో అమ్మవారు,బండారు వారి వీధిలో, బసవన్న గడ్డ శివాలయం, హనుమాన్ యూత్,31 వ వార్డు నందలి పార్క్ దగ్గర, వెంకటేశ్వర దేవాలయం,పాత యుకో బ్యాంకు దగ్గర, హనుమాన్ టెకిడి, ఆర్టీసీ కాలనీ, వల్లబ్ నగర్, పట్టణములో అనేక అమ్మవారి మండపాలలో ప్రత్యేక పూజలు, అలంకారాలు, నైవేద్యాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారి మండపాలు భక్తులతో కిటకిటలాడాయి. పాత బజార్ లో 30 మంది భక్తులు భవాని మాత మాలను స్వీకరించారు.

## ఆశ్రమం పాఠశాల వసతి గృహాల్లో పనిచేస్తున్న వర్కర్ల సమస్యలను పరిష్కరించాలంటూ ఎమ్మెల్యేకు వినతి.



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** ఆశ్రమ పాఠశాలలు వసతి గృహాలలో పనిచేస్తున్న డైలీ వేస్ వర్కర్లకు ఏడు నెలల జీతం బకాయిలు చెల్లించాలని, సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ డైలీ వేజ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం టీపీసీసీ ఉపాధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు ఎస్ మల్లేష్ ఆశ్రమ పాఠశాల యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సురేందర్ లో మాట్లాడుతూ గత 13 రోజులుగా ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న డైలీ వర్కర్ల ఏడు నెలల జీతాలు చెల్లించాలని టైం స్కేల్ జీతాలు అమలు చేయాలని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, పది డిమాండ్ల మీద సమ్మె చేస్తున్నారని, ప్రభుత్వము వీరి డిమాండ్ల పై దృష్టి పెట్టి సమస్యను పరిష్కరించకుండా కాలయాపన చేస్తున్నదని, రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 2010లో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న డైలీ వేస్ వర్కర్లకు పర్మినెంట్ చేయాలని ఒక తీర్మానం చేశారని,ఆ తీర్మానాన్ని గత బిఆర్ఎస్ ప్రభుత్వము పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేసిందని,వీళ్లకు పర్మినెంట్ చేయాలని హైకోర్టు ఆర్డర్ ఇచ్చినా కూడా ప్రభుత్వము విళ్లను గుర్తించలేదు ప్రస్తుతము వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వీళ్ళ సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోవాలని ఎమ్మెల్యే ని కోరడం జరిగిందన్నారు. సమస్యలపై ఎమ్మెల్యే స్పందించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోయి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని అన్నారు. వెంటనే వీళ్ళ సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘంగా సిఐటి సంఘాలుగా డిమాండ్ చేస్తున్నామన్నారు. లేనియెడల పెద్ద ఎత్తున ప్రభుత్వం పై ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎండి సయ్యద్ ఆశ్రమ పాఠశాల వసతి గృహాలలో పనిచేస్తున్న డైలీ వేజ్ వర్కర్లు పద్మ,ఎల్లమ్మ, బలమని, గౌరమ్మ,, నీల రాజు, ఓం ప్రకాష్,నరసింహ, సుధాకర్. ధనమ్మ,శంకరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## పెద్దకొత్తపల్లి లో జూనియర్ కళాశాల నిర్మాణం కోసం ఏబీవీపీ ధర్నా.

**- విద్యార్థులకు పెండింగ్ స్కాలర్షిప్ నిధులను వెంటనే విడుదల చేయాలి.**



**పెద్దకొత్తపల్లి. మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బుధవారం ఏబీవీపీ ఆధ్వర్యంలో విద్యార్థులు భారీ ఎత్తున ఆందోళన చేపట్టారు. వెంటనే 8,300 కోట్ల స్కాలర్షిప్ రీయింబర్స్ విడుదల చేయాలని, మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల కొత్త భవనం నిర్మించాలని డిమాండ్ చేశారు.ఆందోళన సందర్భంగా విద్యార్థులు, పోలీసుల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. పరిస్థితి ఉద్రిక్తంగా మారినప్పటికీ విద్యార్థులు నినాదాలు చేస్తూ తమ డిమాండ్లపై అచంచలంగా నిలిచారు.ఈ సందర్భంగా ఏబీవీపీ కన్వీనర్ రమేష్ మాట్లాడుతూ జూనియర్ కళాశాల నిర్మాణంపై ఎన్నిసార్లు కలెక్టర్ కి, డీఐఓ కి వినతిపత్రాలు ఇచ్చాం. కానీ ఇప్పటి వరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదు. కనీస వసతులు లేని పరిస్థితుల్లో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించకపోతే కలెక్టర్ ఆఫీస్, డీఐఓ ఆఫీస్ ముట్టడికి సిద్ధమవుతాం అని హెచ్చరించారు. స్కాలర్షిప్, రీయింబర్స్ అంశంపై మాట్లాడుతూ ఇది విద్యార్థులకు ఇచ్చే బిక్ష కాదు, పెండింగ్‌లో ఉన్న మొత్తం 8,300 కోట్ల రూపాయల స్కాలర్షిప్ వెంటనే విడుదల చేయాలి. లేకపోతే ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తాం అని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగారు బాబు, నగర కార్యదర్శి ప్రసాద్ కుమార్, నగర సంయుక్త కార్యదర్శి శివ, నాయకులు జ్ఞానేందర్, రామకృష్ణ, చందు తదితరులు పాల్గొన్నారు.

### పెద్దకొత్తపల్లి లో ఘనంగా జగదీశ్వర్ రావు జన్మదిన వేడుకలు.



**పెద్దకొత్తపల్లి. మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ చౌరస్తా వద్ద బుధవారం తెలంగాణ పీసీసీ సభ్యులు, కొల్లాపూర్ కాంగ్రెస్ బుధవారంనాయకులు చింతలపల్లి జగదీశ్వర్ రావు జన్మదిన వేడుకలను కాంగ్రెస్ నాయకులు అభిమానులు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పలువురు స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొని వేడుకకు మరింత రంజకతను తెచ్చారు. మాజీ సర్పంచులు వి. సత్యం, బి. కుర్మయ్య, మాజీ ఎంపీటీసీలు డి. రవికుమార్, తలారి ఖాజా, డాక్టర్ గాదరి చంద్రశేఖర్, ఆదిరాల నర్సింహ, బ్యాగారి మల్లేష్, బి. సాయిబాబు, షఫీ తదితరులు పాల్గొన్నారు. సిజెఆర్ అభిమానులు, స్థానిక యువత, కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై జన్మదిన వేడుకను విజయవంతం చేశారు. జన్మదినం సందర్భంగా జగదీశ్వర్ రావు అభిమానులు నాయకత్వ లక్షణాలను కొనియాడారు. ఆయన ఎల్లప్పుడూ ప్రజల సమస్యల పరిష్కారానికి ముందుండే వ్యక్తి అని పలువురు నాయకులు పేర్కొన్నారు.

## అగ్ని ప్రమాదాలపై అవగాహన కలిగి ఉండాలి



**కోడేరు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం ప్రిన్సిపల్ భగవేని నర్సింహులు అధ్యక్షతన "అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన సదస్సు" నిర్వహించారు. ఈ విద్యా సంవత్సరంలో గౌరవ ఇంటర్ విద్య కమిషనర్ ప్రతి కళాశాలకు అగ్నిమాపక పరికరాలు ఇచ్చి వాటిని వినియోగించే విధానమును అవగాహన కల్పించాలని ఆదేశించిన క్రమంలో కొల్లాపూర్ ఫైర్ సెక్షన్ ఆఫీసర్ కురుమూర్తి, వారి సిబ్బంది కళాశాలలో విద్యార్థులకు అగ్ని ప్రమాదములు, వాటి నివారణ పై చేపట్టవలసిన చర్యలు ప్రయోగాత్మకంగా చేసి చూయిస్తూ, నివారణ ఉపాయములు విద్యార్థులచే చేయిస్తూ వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### MBBS సీటు సాధించిన గాయత్రిని సన్మానించిన BJHPS నాయకులు



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా కేంద్రంలోని నాలుగో వార్డు నర్సింగయపల్లి గ్రామంలో తూర్పాటి రాము సుజాత గార్ల కుమార్తె తూర్పాటి గాయత్రి గవర్నమెంట్ మెడికల్ కాలేజ్ ఆసిఫాబాద్ లో %వీదీదీూ% సీటు సాధించిన సందర్భంగా బేడ బుడగ జంగం నాయకులు గాయత్రి ని శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా గాయత్రి తండ్రి తూర్పాటి రాము మాట్లాడుతూ నర్సింగయ్య పల్లి గ్రామంలో బేడ బుడగ జంగం కులంలో మొదట గా తన కుమార్తె ఎంబిబిఎస్ సీటు సాధించినందుకు సంతోషం గా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తూర్పాటి హనుమంతు, గగనం రాజు, తూర్పాటి చిన్న కోటయ్య, తూర్పాటి శంకర్ శర్మ, గగనం శివుడుతదితరులు పాల్గొన్నారు.

# సంపూర్ణ ఆరోగ్య రక్షణే పోషణ మాసోత్సవ లక్ష్యం

**- ఐసిడిఎస్ సూపర్వైజర్ గిరిజ**



**లింగాల, మేజర్ న్యూస్ :** మాతా శిశు సంపూర్ణ ఆరోగ్య రక్షణే పోషణ మాసోత్సవ లక్ష్యమని, ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములై విజయవంతం చేయాలని ఐసిడిఎస్ లింగాల సెక్టార్ సూపర్వైజర్ గిరిజ అన్నారు. బుధవారం అప్పాయిపల్లి గ్రామంలో పోషణ మాసోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పౌష్టికాహారంపై మినిట్స్,ఆకుకూరలు, పండ్లు, కూరగాయలు, బెల్లం, పాలు, గుడ్లు, చేపలు,మాంసం ప్రతిరోజూ తినే ఆహారంలో సమతుల ఆహారం ఉండేలా చూసుకోవాలని వివరించారు. ఈ సందర్భంగా ఆమె మహిళా సాధికారిక గురించి మాట్లాడుతూ బాల్యవివాహాలు, వరకట్న వేధింపులు, గృహహింస, సఖి సేవల గురించి వివరించారు. పోషన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా తల్లులందరికీ సరైన పోషకాహారం,సమతుల ఆహారం, చిరుధాన్యాలు, ఆకుకూరలు తీసుకోవాలని జాగ్రత్తలను తెలియజేశారు.పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత, పిల్లల పెరుగుదల కుంటు పడితే జరిగే అనర్థాలు, తీవ్రలోప పోషణకు సంబంధించి వివరాలను గర్భిణిలు, బాలింతలు, మహిళలకు తెలిపారు. చిన్నపిల్లలకు అక్షరాభ్యాసం నిర్వహించారు. గర్భిణీలు, బాలింతలు, మహిళలు పౌష్టికాహారం తీసుకుంటామని, అవసరమైన జాగ్రత్తలు తీసుకుంటామని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చగా సూపర్వైజర్ గిరిజతో పాటు మహిళలు, చిన్నారులు ఆటపాటలతో సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం జ్యోతి, అంగన్వాడీ టీచర్లు సువర్ణ, స్వాతి, సాలెమ్మ, రాజేశ్వరి, ఆశాలు భాగ్యశ్రీ, భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి పొర చికిత్స శిబిరం



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** తెలకపల్లి మండల కేంద్రంలోనిసర్వేంద్రియానం నయనం ప్రధానం అన్న విధానంతో" దాత చీమర్ల జగదీశ్వర్ రెడ్డి హేమలతల సౌజన్యంతో మండల కేంద్రంలోని సి.ఎల్.ఆర్. విద్యా సంస్థలో శంకర నేత్రాలయ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కంటి పొర చికిత్స శిబిరం ఎంతో హర్షణీయమని సి.ఎల్.ఆర్. విద్యా సంస్థ కరస్పాండెంట్ ఉంద్యాల రాజమహేందర్ రెడ్డి, నాగర్ కర్నూల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె. రవికుమార్ అన్నారు. బుధవారం మండల కేంద్రానికి చేరుకున్న వారు మండల కేంద్రంలోని ఉచిత కంటి పొర శిబిరాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటువంటి వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం ఈ ప్రాంత ప్రజలకు ఎంతో ఉపయోగకరమని ప్రతి ఒక్కరూ దాతలు అందిస్తున్న ఆరోగ్య వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా నిర్వాహకులను వారు అభినందించారు. అనంతరం జిల్లా వైద్యాధికారి ని సి ఎల్ ఆర్ విద్యాసంస్థ కరస్పాండెంట్ వి.రాజ మహేందర్ రెడ్డి, జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ కార్యదర్శి సి రమేష్ రెడ్డిలు ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఇప్పటివరకు వరకు సుమారు 460 మంది కంటి పరీక్షలు చేయించుకున్నట్లు వారు తెలిపారు. ఆపరేషన్ కోసం 25 మందిని గుర్తించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ కార్యదర్శి చీమర్ల రమేష్ రెడ్డి, విద్యా సంస్థ కరస్పాండెంట్ ఉంద్యాల రాజమహేందర్ రెడ్డి, జిల్లా వ్యాక్సిన్ స్టోర్ మేనేజర్ కుమార్, సింగిల్ విండో వైస్ చైర్మన్ మామిళ్ళపల్లి యాదయ్య, ప్రిన్సిపల్స్ సందీప్ కుమార్, ఎం ప్రకాష్ రెడ్డి, నేత్ర వైద్యులు, సిబ్బంది, నిర్వాహకులు పాల్గొన్నారు.



## క్రీడాకారులను ప్రోత్సహించడం అభినందనీయం. - మాజీ మంత్రి లక్ష్మారెడ్డి

**- రాయల్ క్రికెట్ టీం క్రీడాకారులకు టీషర్ట్స్ అందజేసిన సంతోష్ నాయక్...**



**బాలానగర్ మేజర్ న్యూస్ :** క్రీడాకారులను ప్రోత్సహించడం అభినందనీయమని దాతలు ముందుకు వచ్చి క్రీడాకారులను సహకరించడం సంతోషకరమైన విషయమని మాజీ మంత్రి లక్ష్మారెడ్డి తెలిపారు ఈ సందర్భంగా రాయల్ టీంకు టీషర్టులను బహుకరించిన వాయిల్ కుంట తండాకు చెందిన సంతోష్ నాయక్ ను ఆయన అభినందించారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ క్రీడకారులను ప్రోత్సహిస్తే రాష్ట్రస్థాయిలో జాతీయ స్థాయిలో అంతర్జాతీయ స్థాయిలో రాణించేందుకు మంచి అవకాశాలు ఉంటాయని మండల స్థాయిలో క్రీడలను నిర్వహించడం ద్వారా యువకుల్లో ఉత్సాహం, ఉల్లాసం నెలకొంటుందని, అలాగే మానసిక ప్రశాంతత ఏర్పడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. బిఆర్ పిఎల్ క్రికెట్ టోర్నమెంట్ ను పురస్కరించుకొని బుధవారం పెద్దయ్యపల్లి చౌరస్తా లో రాయల్ టీంకు కావాల్సిన క్రికెట్ డ్రెస్సుతో పాటు ఇతర క్రికెట్ కు సంబంధించిన ఇతర సామాగ్రిని సమకూర్చేందుకు కృషి చేశానని సంతోష్ నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టిజిసిసి మాజీ చైర్మన్ వాల్యా నాయక్, జడ్పీ వైస్ చైర్మన్ కోడగల్ యాదయ్య, డిసి ఎంఎస్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రావు, ప్రధాన కార్యదర్శి చెన్నారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ వెంకటాచారి, మాజీ సర్పంచ్ గోపి నాయక్, మంజు నాయక్, రామ్ లాల్ నాయక్, గోపాల్ రెడ్డి, మల్లేష్, శివానందరెడ్డి, గణేష్ గౌడ్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## అన్నపూర్ణ దేవి అలంకరణతో వాసవి మాత దర్శనం.



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలోని శ్రీ కన్యకా పరమేశ్వరి దేవి దేవాలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం మూడవ రోజు అన్న పూర్ణ దేవి అలంకరణలో వాసవి మాత అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం 5 గంటల నుంచి సుప్రభాతం, అమ్మవారికి అభిషేకాలు,వేద పారాయణం, భగవద్గీత, విష్ణు సహస్రనామ పారాయణం, దంపతలచే సామూహిక కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చేయుత ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరం లో దాదాపు 50 మంది స్వచ్ఛందంగా రక్త దానం చేశారు. ఆదే విధంగా జేఎస్ డాన్స్ అకాడమీ చిన్నారులు చేసిన నృత్యాలు అందరినీ ఆకట్టుకుందని తెలిపారు. అనంతరం పెద్ద మంగళహారతి, భక్తులకు అన్న ప్రసాదం వితరణ కార్యక్రమాలు నిర్వహించినట్లు దేవాలయం చైర్మన్ పౌండర్ ట్రస్టీ జూలూరి రమేష్ బాబు, ఉత్సవ కమిటీ



అధ్యక్షుడు గందె రవి తెలిపారు. ఈ సందర్భంగా దేవాలయం చైర్మన్ మాట్లాడుతూ అమ్మవారికి ప్రతి రోజూ ప్రత్యేక పూజలు, సాంస్కృతిక కార్యక్రమలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సాయంత్రం నాదస్వర విన్యాసం, కోలాటాలు, దాండియా తోపాటు మంత్ర పుష్పం, తీర్థ ప్రసాదాలు వితరణ కార్యక్రమాలు ఉంటాయని దేవాలయం చైర్మన్ రమేష్ బాబు, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గందె రవి, కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శులు గుండల రేవంత్, డి, నితిన్, కోశాధికారి లు సంబు తరుణ్, పోల గిరిబాబు, ఆర్యవైశ్య మహాసభ సంఘం మండల అధ్యక్షుడు గంధం కిరణ్ ప్రసాద్, పట్టణ అధ్యక్షుడు వాస శేఖర్, ఆర్యవైశ్య మహాసభ సంఘం సభ్యులు, అనుబంధ సంఘాల సభ్యులు, మహిళలలు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
గురువారం
25 సెప్టెంబర్ 2025

## క్షయ మందులతో పాటు పౌష్టికాహారం ఆహారం తీసుకోవాలి

### ప్రతి క్షయ రోగి సంపూర్ణ చికిత్స తీసుకోవాలి

### జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె. రవికుమార్



**బిజినపల్లి మేజర్ న్యూస్ :** క్షయ చికిత్స లో మందులతో పాటు మంచి బలవర్ధకమైన పౌష్టికాహారం తీసుకుంటేనే వ్యాధి నుంచి తొందరగా కోలుకుంటారు అని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె. రవికుమార్ తెలిపారు. బుధవారం నాడు బిజినేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డి ఎం హెచ్ ఓ ఆధ్వర్యంలో బిజినపల్లి మండలంలోని క్షయ రోగులకు పోషకాహార కిట్లు లను అందించారు. ఈ పోషకాహార కిట్లు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆర్థిక సహకారంతో, భవిష్య భారత్ ట్రస్ట్ మరియు వైద్య ఆరోగ్యశాఖ సంయుక్తంగా ఈ పోషకాహార కిట్టులను అందిస్తున్నామని తెలియజేశారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ మాట్లాడుతూ క్షయ రోగులకు వ్యాధినిరోధక శక్తి చాలా తక్కువగా ఉంటుంది, కావున మందులతో పాటు, మాంసకృతులు కలిగిన బలవర్ధకమైన పౌష్టికాహారం తీసుకోవడం వలన క్షయ వ్యాధి నుంచి తొందరగా కోలుకుంటారు. ప్రతి పోషకాహార కిట్టులో 1.5 కిలోల కందిపప్పు, 1 కిలో పల్లీలు,అరకిలో బెల్లం, మూడు కిలోల గోధుమపిండి,ఒక లీటర్ సన్ ఫ్లవర్ ఆయిల్,1 కిలో ప్రోటీన్ పౌడర్ ఉంటాయి. ఈరోజు 227 క్షయ రోగులకు తిమ్మాజీపేట, నాగర్ కర్నూల్, తెలకపల్లి మండల కేంద్రంలో ఈ పోషకాహార కిట్లను అందజేస్తున్నట్టు డి ఎం హెచ్ ఓ తెలిపారు. లట్టుపల్లి పాలెం బిజినపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధి రోగులు అధిక సంఖ్యలో పాల్గొని కిట్లు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ శివకుమార్,భవిష్య భారత్ ట్రస్ట్ స్టేట్ మేనేజర్ బాల హనుమంతు, జిల్లా మేనేజర్ అలీ, డాక్టర్ పవన్ కళ్యాణ్,ఎస్ టి ఎస్ శ్రీను,పర్యవేక్షకులు అశోక్, మంగ, ఆంజనేయులు, వేద ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అన్నపూర్ణాదేవి అలంకరణలో అమ్మవారు..



వెల్దండ మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని బుధవార్ పేట ఆంజనేయ స్వామి దేవాలయంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మూడవరోజు బుధవారం అన్నపూర్ణాదేవి అలంకరణలో అమ్మవారికి ఉత్సవ కమిటీ అధ్యక్షులు బికుమాండ్ల శ్రీనివాస్ తేజస్విని దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని కుంకుమార్చన చేశారు ఉత్సవాలకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర బిజెపి నాయకులు తల్లోజు ఆచారి గారు పాల్గొని అమ్మవారికి పూజలు నిర్వహించారు అనంతరం నాగర్ కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బచ్చు రామకృష్ణ గారి ఆధ్వర్యంలో పూజలు నిర్వహించిన దంపతులను ముఖ్య అతిథులను ఘనంగా సన్మానించారు అనంతరం అన్న ప్రసాద వితరణ గావించారు కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఆంజనేయులు, పూరి వజ్ర లింగం, పూరి ఎర్ర వజ్ర లింగం, జిల్లా మహాసభ ప్రచార కార్యదర్శి మిర్యాల రాజయ్య. పూరి రమేష్. జూలూరు ఈశ్వరయ్య, జూలూరి బాలస్వామి. ఉప్పు శ్రీనివాస్. పాలాది సంతు. జూలూరి సైదులు. కాసం అరవిందు. పసుపుల రాఘవేందర్. విజేందర్ రెడ్డి. శశి పాల్ రెడ్డి. వెంకటయ్య. మల్లేష్, రాజేందర్ రెడ్డి. యాదగిరి. దేవేందర్, తోపాటు పలువురు నాయకులు మహిళలు భక్తులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అగ్నిమాపక మాక్ డ్రిల్.

### ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు.



**పెద్దకొత్తపల్లి. మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ బగవేణి నర్సింహులు అధ్యక్షతన నిర్వహించారు. అగ్నిప్రమాదాల నివారణ, తక్షణ స్పందన విధానాలపై కొల్లాపూర్ ఫైర్ సెక్షన్ ఆఫీసర్ కురుమూర్తి శిక్షణతో పాటు మెలకువలు నేర్పించారు. ఆయనతో పాటు ఫైర్ సిబ్బంది విద్యార్థులకు అగ్నిప్రమాదాల సమయంలో పాటించవలసిన భద్రతా చర్యలు, మంటలను ఆర్పే పద్ధతులు, అత్యవసర పరిస్థితుల్లో అనుసరించాల్సిన మార్గదర్శకాలను సవివరంగా వివరించారు. ఫైర్ సిబ్బంది మాక్ డ్రిల్ నిర్వహించి, అగ్నిమాపక పరికరాల వాడకం, గ్యాస్ లీకేజీలు, విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వంటి కారణాలతో జరిగే ప్రమాదాలను ఎదుర్కోవడంలో పాటించాల్సిన జాగ్రత్తలను విద్యార్థులకు చూపించారు. విద్యార్థులు స్వయంగా అగ్నిమాపక పరికరాలను ఉపయోగించి ప్రాక్టికల్ అనుభవం పొందారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ బగవేణి నర్సింహులు మాట్లాడుతూ అగ్నిప్రమాదాలు ఎప్పుడైనా ఎదురవుతాయి. అవగాహనతోనే వాటిని నియంత్రించవచ్చు. విద్యార్థులు ఇలాంటి శిక్షణల ద్వారా జాగ్రత్తలు నేర్చుకోవడం సమాజానికి ఉపయోగపడుతుందని అన్నారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు రమేష్, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొని మాక్ డ్రిల్‌ను ఆసక్తిగా వీక్షించారు. విద్యార్థులు భవిష్యత్తులో కూడా ఇలాంటి అవగాహన కార్యక్రమాలు తరచూ నిర్వహించాలని కోరారు.

# విజయవంతమైన చిన్న పిల్లల వైద్య శిబిరం



**బిజినపల్లి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో బుధవారం నిర్వహించిన చిన్న పిల్లల వైద్య శిబిరం విజయవంతం అయింది. స్వస్థనారి స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఈ వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రవికుమార్ మాట్లాడుతూ ప్రతి మహిళ బిడ్డకు ఆరు నెలలు వచ్చేవరకు తప్పనిసరిగా బ్రెస్ట్ ఫీడింగ్ ఇవ్వాలని సూచించడం జరిగింది బెస్ట్ ఫీడింగ్ ఇవ్వడం వల్ల తల్లి బిడ్డకు మధ్య ప్రేమానురాగాలు మెరుగవుతాయని తెలియజేశారు మరియు బ్రెస్ట్ ఫీడింగ్ ఇవ్వడం వల్ల బెస్ట్ క్యాన్సర్ గర్భాశయ ముఖద్వారం క్యాన్సర్ వంటి రోగాలు స్త్రీలకు జరిచేరవని సూచించారు ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాల నుండి డాక్టర్ సుష్మజ చిన్న పిల్లల వైద్య దిక్కులు (అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ పీడియాట్రిక్స్) మాట్లాడుతూ చిన్నపిల్లల తల్లిదండ్రులకు పిల్లల పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలు పెరుగుదలను గమనించాలని సూచించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒకటి నుండి మూడు నెలల వరకు నవ్వడం శబ్దాలను గ్రహించడము ఐ కాంటాక్ట్ ఉంటుంది. నాలుగు నుండి ఆరు నెలల వరకు కూర్చోవడం ద్రవ పదార్థాలు తీసుకోవడం పండ్లు రావడం ఆకటం జరుగుతుంది. అదేవిధంగా 7 నుండి 9 నెలల వరకు ఆకటము కూర్చోవడం నిలబడడానికి ప్రయత్నించటం జరుగుతుంది. 10 నుండి 12 నెలల వరకు చూడటం వినటం తొలి పలుకులు సొంతంగా నిలబడటం చెప్పిన మాటలు అర్థం చేసుకోవడంలి జరుగుతుందని ఈ పెరుగుదలను ప్రతి తల్లిదండ్రులు గమనించాలని సూచించారు ఇందులో ఏమైనా అయితే జిల్లాకేంద్రంలోని చిన్న పిల్లల వైద్య నిపుణులు సంప్రదించాలని సూచించారు అనంతరం స్థానిక వైద్యాధికారి డాక్టర్ ప్రియాంక మాట్లాడుతూ ప్రతి మహిళ శిశువుకు ఆరు నెలలు నిండే వరకు తప్పనిసరిగా చనుపాలు ఇవ్వాలని (బ్రెస్ట్ ఫీడింగ్) సూచించడం జరిగింది. అదేవిధంగా ఆరు నెలల తర్వాత అదనపు ఆహారం ఇవ్వాలని ఆలుగడ్డ పప్పు దినుసులు ఆకుకూరలు క్యారెట్ కుక్కర్లో వేసి ఉప్పు కారం వేయకుండా ఒక సంవత్సరం వరకు మెత్తగా ఉడికించి పెట్టాలని సూచించారు ఈ కార్యక్రమంలో 130 మంది చిన్నపిల్లలకు వైద్యము మరియు సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎన్సిడి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ కృష్ణమోహన్ డాక్టర్ సాయిరాం గౌడ్ డాక్టర్ సత్యలక్ష్మి డిపి ఏమో వెంకటయ్య టిహెచ్ఎన్ జాక్లిన్ నర్సింగ్ ఆఫీసర్ కదారి శాంతి ఎంపీ ఎ జి ఓ బాదం రాజేశ్వర్ సూపర్వైజర్ గోవింద సుజాత హెల్త్ అసిస్టెంట్ గోవర్ధన్ ఏఎన్ఎం గజవర్ధనమ్మ ల్యాబ్ టెక్నీషియన్ ఇస్లావత్ వెంకటేష్ నాయక్ ఆశాలు పార్వతి విజయ లీల జయమ్మ మరి హాస్పటల్ సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.

## అచ్చంపేట నియోజకవర్గంలో 19 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే.



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట నియోజకవర్గం అభివృద్ధి పథంలో తీసుకెళ్ళేందుకు తన శక్తివంచన లేకుండా పనిచేస్తానని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. ఈ క్రమంలోనే నియోజకవర్గంలో పలు మండలాల్లో అభివృద్ధి పనులకు 19 కోట్లు నిధులతో శ్రీకారం చుట్టినట్లు టిపిసిసి ఉపాధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ రామకృష్ణ అన్నారు. బుధవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రంలో విద్యాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టారని,ఈ క్రమంలోనే అచ్చంపేట నియోజకవర్గం వివిధ ప్రభుత్వ పాఠశాలలో కళాశాలలకు నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. లింగాల మండల కేంద్రంలో నూతనంగా ఇంటిగ్రేట్ ట్రైబల్ గురుకుల భవనానికి మూడు కోట్లు నిధులు మంజూరు అయ్యాయని, అలాగే మండలంలోని ప్రైమరీ స్కూల్కు 30 లక్షలు, అమ్రాబాద్ మండలం లోని జూనియర్ కాలేజీకి 20 లక్షలు, డిగ్రీ కళాశాల కాంపౌండ్ నిర్మాణానికి 20 లక్షలు, తిప్పారెడ్డి పల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలకు 50 లక్షలు, అచ్చంపేట పట్టణంలోని సాయి నగర్ లో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు 60 లక్షలు, అచ్చంపేట పట్టణంలోని స్టడీ సర్కిల్ సెంటర్ లైబ్రరీ కోసం 60 లక్షలు, లింగాల మండలంలోని ఆవుసలి కుంట గ్రామ ప్రాథమిక పాఠశాలకు ఐదు లక్షలు, మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఐదు లక్షలు, కిచెన్ టాయిలెట్స్ కోసం ఐదు లక్షలు, కస్తూర్బా పాఠశాలల మరమ్మత్తుల కోసం ఐదు లక్షలు మంజూరు చేయడం జరిగిందని, త్వరలో పనులను ప్రారంభించడం జరుగుతుందని అన్నారు.

# పేదల భరోసా - కాంగ్రెస్ సంక్షేమ పథకాలు

### - ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ - ఉప్పునుంతల ప్రభుత్వ ఆసుపత్రిలో వాటర్ ప్లాంట్ ప్రారంభం

### - వికలాంగుల భవనానికి శంకుస్థాపన



ఉప్పునుంతల మేజర్ న్యూస్ : ఉప్పునుంతల మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో నూతనంగా ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే పేద కుటుంబాలకు మంచినీరు అందించాలనే ఉద్దేశ్యంతో ఈ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం విద్య, ఆరోగ్య రంగాలపై అత్యంత ప్రాధాన్యతనిస్తోంది. పేదలకు ఉచిత విద్య, ఉచిత వైద్యం అందించడమే లక్ష్యం. ఆరోగ్యశ్రీ పథకం ద్వారా పేదలకు రూ.10 లక్షల ఆరోగ్య భీమా కల్పించడం కాంగ్రెస్ ప్రభుత్వానికి చరిత్రాత్మక ఘనత. అదేవిధంగా బడుగు,బలహీన వర్గాల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నాం అని తెలిపారు.

వికలాంగుల భవనానికి శంకుస్థాపన : మండల కేంద్రంలో వికలాంగుల భవనానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వికలాంగుల సంక్షేమానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ స్వప్న,మండల కాంగ్రెస్ అధ్యక్షులు కట్ట అనంతరెడ్డి, మామిళ్లపల్లి దేవాలయ చైర్మన్ వేముల నరసింహారావు, మాజీ ఎంపీపీ తిప్పర్తి అరుణ నరసింహారెడ్డి,యువజన కాంగ్రెస్ మండల ఇన్‌చార్జ్ శేఖర్ గౌడ్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు మేడమని భాస్కర్, సింగిల్ విండో డైరెక్టర్లు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, దేవస్థానాల కమిటీ డైరెక్టర్లు, ఎస్సీ%-%ఎస్టీ%-%బీసీ సెల్ మండల అధ్యక్షులు, ఐఎన్‌టీయూసీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు, అధికారులు పాల్గొన్నారు.

## మల్లికార్జున ఫర్టిలైజర్ ఆకస్మిక తనిఖీ - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి




**పెబ్బేరు మేజర్ న్యూస్ :** రైతులకు అవసరమైన యూరియాను పారదర్శకంగా అందించేందుకు బుధవారం వ్యవసాయ శాఖ అధికారులకు తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి. తెలిపారు. పెబ్బేరు మున్సిపాలిటీ కేంద్రంలో మల్లికార్జున ఫర్టిలైజర్ షాపు ను కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇప్పటి వరకు వచ్చిన యూరియా ఎంత రైతులకు అమ్మిన వివరాలను రిజిస్టరు ద్వారా పరిశీలించారు. డి. ఎ.పి, పొటాషియం, ఇతర ఎరువుల నిల్వలను కలెక్టర్ పరిశీలించారు. యూరియా అవసరం ఉన్న రైతులకు పారదర్శకంగా యూరియా అందించేందుకు వ్యవసాయ అధికారులు ప్రణాళికలు చేసుకోవాలని సూచించారు. పెబ్బేరు, శ్రీరంగాపూర్ లో ఎరువుల అవసరాల పై వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మురళి గౌడ్ . అగ్రికల్చర్ ఏవో షేక్ మున్న .గిరుదావరి రాఘవేందర్. ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం చేసి ప్రాణదాతలు కండి స్వచ్ఛంద రక్తదాన శిబిరం విజయవంతం



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ప్రాణదాతలుగా మారాలని సి ఎల్ ఆర్ విద్యాసంస్థ కరస్పాండెంట్ ఉంద్యాల రాజ మహేందర్ రెడ్డి అన్నారు. స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా బుధవారం జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ, రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని సి ఎల్ ఆర్ కళాశాలల యాజమాన్యం సహకారంతో సిఎల్ఆర్ కళాశాల ప్రాంగణంలో స్వచ్ఛంద రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా. రవి కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ "రక్తదానం అత్యంత పావనమైన మానవ సేవ అని మనం ఇచ్చే ఒక యూనిట్ రక్తం మరొకరి ప్రాణాన్ని కాపాడగలదని సమాజంలో ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండేందుకు రక్తదానం ఒక అతి ముఖ్యమైన భాగం. మీరు చదువుతో పాటు సామాజిక సేవా భావన కలిగి ముందుకు రావడం ప్రశంసనీయమైన విషయం అని అన్నారు. ఈ రోజు మీరు చేసిన రక్తదానం మీ జీవితంలో మంచి జ్ఞాపకంగా నిలిచిపోతుంద ని విద్యార్థులు ఇలా సమాజం కోసం ముందుకు వస్తే, రాబోయే కాలంలో మరింత ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించగలము." అలాగే, యువత సమాజానికి ఆదర్శంగా నిలిచి, నిరంతరం రక్తదానం చేస్తూ మానవత్వానికి తోడ్పడాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ రాజ మహేంద్ర రెడ్డితోపాటు రెడ్ క్రాస్ సొసైటి సెక్రటరీ రమేష్ రెడ్డి, యూత్ రెడ్ క్రాస్ జిల్లా కన్వీనర్ కుమార్, కలశాల యాజమాన్యం, విద్యార్థులు యువకులు పాల్గొన్నారు.

## జీఎస్టీ 2.0 తో సామాన్యులకు లాభం చేకూరానుంది, బీజేపీ జిల్లా కౌన్సిల్ మెంబర్ అజేయ్ గౌడ్



**రేవల్లి మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన తాజా జీఎస్టీ సంస్కరణలు పేద, మధ్య తరగతి, చిరు ఉ ద్యోగ కుటుంబాలకు ఊరట కలిగించనున్నాయి అని బీజేపీ జిల్లా కౌన్సిల్ మెంబర్ మాచర్ల అజేయ్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ దేశ ప్రజల పై అనవసర భారం మోపకుండా సామాన్యుపై ఆర్థిక భారం తగ్గనుంది. కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ అధ్యక్షతన జీఎస్టీపై కేంద్రం కొత్త నిర్ణయం తీసుకుందన్నారు. కేంద్ర ప్రభుత్వం వివిధ రకాల టాక్స్ లు లేకుండాదేశం అంత ఒకే విధంగా టాక్స్ వుండేటట్లు జీఎస్టీ ని ఏర్పాటు చేసింది. అప్పటి నుండి ఇప్పటి వరకు 5, 12, 18, 28 శాతం పన్ను రకాలుగా నాలుగు శ్లాబ్‌లు అమలులో ఉండగా, జీఎస్టీ 2.0 కొత్త విధానంతో ఇప్పుడు 5 నుంచి 18 శాతం వరకు రెండు శ్లాబ్‌లను అమలు చేయాలని కేంద్రం నిర్ణయించింది. ఈ మార్పు చిన్న ఉద్యోగులు, కూలీలు, స్వయం ఉపాధి చేసుకునే వర్గాలకు ఉపశమనం కలిగించనుందని అయితే ప్రజలకు హాని కలిగించే సిగరెట్లు, గుట్కా, పాన్ మసాలాలపై మాత్రం 40 శాతం పన్ను సరైనదే అజేయ్ గౌడ్ అన్నారు.

## దేవి శరన్నవరాత్రులలో అన్నపూర్ణాదేవి మాతకు ప్రత్యేక పూజలు



**బిజినపల్లి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పాలెం గ్రామం లో శ్రీ శ్రీ అలివేలు మంగ వెంకటేశ్వర స్వామి సన్నిధిలో దేవి శరన్నవరాత్రుల ఉత్సవాల భాగంగా మూడవరోజు అమ్మ వారి ప్రత్యేక అలంకరణ తో పూజలు వేదమూర్తులైన బ్రాహ్మణులచే శాస్త్రోక్తంగా వేదమంత్రో చరణాల మధ్య వైభవంగా బుధవారం నాడు నిర్వహించారు. అన్నపూర్ణ దేవిగా మహిళలు ప్రత్యేకంగా అమ్మవారిని అలంకరించారు. పూజారి వంశీ శర్మ శాస్త్రోక్తంగా వేదమంత్రాల తో కూరగాయల కృష్ణ దంపతులు రాజమౌళి దంపతులు దంపతులు అమ్మవారి అభిషేకం, యజ్ఞము పాల్గొన్నారు. సాయంకాలం, బతుకమ్మ కోలాటాలు ఫ్రెండ్స్ యూత్ క్లబ్, పద్మావతి మహిళా మాతృమండలి ,ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు జరిగియాయి. అనంతరం అమ్మవారికి ప్రత్యేక నైవేద్యాలు సమర్పణ చేసి ,భక్తులకు వేద ఆశీర్వచనాలతో పాటు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాజేశ్వరి, శారద ,పద్మ, రజిత, ఫ్రెండ్స్ యూత్ క్లబ్ సభ్యులు ప్రమోద్ కుమార్, ఆనంద్ సింగ్, ఆనంద్, వినయ్, సన్నీ ,నరసింహ, వెంకటేష్, అల్లోజి ,విటల్ సింగ్, మహిళలు చిన్నారులు భక్తులు తదితరులు అధిక సంఖ్యలో భక్తి శ్రద్ధలతో పాల్గొన్నారు.

# తాడూర్ తహసీల్దార్ కార్యాలయం ఆకస్మికంగా తనిఖీ

**- మండలంలోని గ్రామాల వారీగా ఓటరు జాబితా పరిశీలన,**

**- ఓటరు జాబితా సవరణపై ఆదేశాలు,**

**- జిల్లా కలెక్టర్,బాదావత్ సంతోష్**



**నాగర్ కర్నూల్, మేజర్ న్యూస్ :** నాగర్‌కర్నూల్ జిల్లా తాడూరు మండలం తహసీల్ కార్యాలయంలో కలెక్టర్ బాదావత్ సంతోష్, బుధవారం అకస్మికంగా తనిఖీ చేశారు 2002 ఓటర్ల జాబితా ప్రకారం ప్రస్తుతం ఆ జాబితాలోని ఓటర్లు ఏ పోలింగ్ కేంద్రంలో ఉన్నారని సమాచారాన్ని గుర్తించాలని కలెక్టర్ బూతు స్థాయి అధికారులకు సూచించారు బూతు స్థాయి అధికారులతో కలెక్టర్ మాట్లాడి వివరాలను అడిగి తెలుసుకున్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ తాడూర్ తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (%ాజూవఎఱఖశ్రీ ×త్‌వఅంఱజవ =వజఱంఱశీఅ%) కార్యక్రమాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని మరియు ఎలాంటి తప్పులు జరగకుండా చూసుకోవాలని అధికారులకు కఠినమైన సూచనలు చేశారు. 2002 సంవత్సరానికి సంబంధించిన ఓటర్ల జాబితా మరియు 2025 సంవత్సరానికి సంబంధించిన ప్రస్తుత ఓటర్ల జాబితాలను సరిపోల్చడం ద్వారా ఈ %=వజఱంఱశీఅ% కార్యక్రమాన్ని సమీక్షించారు. మండలంలోని గ్రామాలపై వివిధ రెవెన్యూ గ్రామాల ఆధారంగా 2002 సంవత్సరం పోలింగ్ కేంద్రాల మ్యాపింగ్ వివరాలను పరిశీలించారు. అప్పటి ఓటర్ల జాబితా ప్రకారం, ఆ జాబితాలో ఉన్న ఓటర్లు ప్రస్తుతంలో ఏ పోలింగ్ కేంద్రాల్లో నమోదు అయ్యారు అని గుర్తించాల్సిందిగా కలెక్టర్ బాదావత్ సంతోష్, అధికారుల కు స్పష్టమైన సూచనలు ఇచ్చారు. ఇటీవల మరణించిన లేదా వివాహం అయి ఇతర జిల్లాల్లోకి వెళ్ళిపోయిన వారి పేర్లను జాబితా నుండి తొలగించడం ముఖ్యమని ఆయన సూచించారు. అదేవిధంగా, 18 ఏళ్లు నిండి ఓటరుగా అర్హత పొందిన వారిని %ఖీశీతీఎ%-6 ద్వారా నూతన ఓటరు జాబితాలో చేర్చడం కోసం చర్యలు తీసుకోవాలని సూచించారు. కలెక్టర్, మండలంలోని అన్ని గ్రామాల వారీగా తయారు చేసిన ఓటరు జాబితాలను క్షుణ్ణంగా పరిశీలించి, ఎలాంటి పొరపాట్లు జరగకుండా సిబ్బందికి పలు ముఖ్య సూచనలు చేశారు. ఈ చర్యల ద్వారా ఓటరు జాబితా సరికొత్త, సమగ్ర, విశ్వసనీయంగా ఉండేలా చూడాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేసినారు.

# ప్రభుత్వానికి అందించే సీఎంఆర్ రైస్ ను 100% అందించాలి

**- మిల్లింగ్ సామర్థ్యానికి అనుగుణంగా బ్యాంకు గ్యారంటీ తప్పనిసరిగా సమర్పించాలి. - జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**



**నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్:** కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆధ్వర్యంలో, బుధవారం అదనపు కలెక్టర్ పి. అమరేందర్ సమక్షంలో రైస్ మిల్లర్లతోపాటు పౌరసరఫరాల శాఖాధికారులతో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఖరీఫ్ 2024-25 మరియు రబీ 2024-25 సీజన్లలో రైస్ మిల్లర్ల ద్వారా సీఎంఆర్ (కస్టమ్ మిల్లింగ్ రైస్) అందజేయడంపై, అలాగే రాబోయే ఖరీఫ్ 2025-26 సీజన్ ఏర్పాట్లపై చర్చ జరిగింది. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాబోయే ఖరీఫ్ 2025-26 సీజన్‌కు సంబంధించి ప్రతి మిల్లర్ తమ మిల్లింగ్ సామర్థ్యానికి అనుగుణంగా బ్యాంకు గ్యారంటీ తప్పనిసరిగా సమర్పించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ఇది సమర్పించని మిల్లర్లు సీజన్‌లో పాల్గొనే అర్హత కోల్పోతారని హెచ్చరించారు. సీఎంఆర్ రికవరీ పూర్తిస్థాయిలో జరగాలని, రికవరీలో ఎటువంటి నిర్లక్ష్యాన్ని సహించబోమని కలెక్టర్ అన్నారు. రబీ సీజన్‌కు సంబంధించిన సీఎంఆర్ బియ్యం ప్రభుత్వానికి అందించాల్సిన డెలివరీ తక్కువగా ఉందని వ్యక్తం చేశారు. ఈ విషయంలో ఇకపై ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా మిల్లర్లు శాతం వంద బియ్యాన్ని ప్రభుత్వానికి అందించేలా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. రాబోయే సీజన్లలో సీఎంఆర్ రికవరీ పూర్తిస్థాయిలో జరిగేలా జిల్లా స్థాయి అధికారులు కఠినంగా పర్యవేక్షించాలని సూచించారు. మిల్లర్లు సమయానికి సీఎంఆర్ బియ్యం అందజేస్తే నాగర్ కర్నూల్ జిల్లాకు రాష్ట్రవ్యాప్తంగా మంచి పేరు వస్తుందని కలెక్టర్ గుర్తు చేశారు. జిల్లా ప్రతిష్టను కాపాడే బాధ్యత మిల్లర్లపై కూడా ఉందని తెలిపారు. సమావేశంలో మిల్లర్లు తమ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లగా, వాటిని పరిష్కరించే దిశగా తగిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ బాదావత్ సంతోష్ హామీ ఇచ్చారు. ఈ సమావేశానికి జిల్లా పౌరసరఫరాల అధికారి నరసింహారావు, డిఎం సివిల్ సప్లై రాజేందర్, సంబంధిత విభాగాల అధికారులు, నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా రైస్ మిల్లర్లు హాజరయ్యారు.

# తుల్ల వీరేందర్ గౌడ్ కలిసిన దివాకర్ గౌడ్.



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులైన తుళ్ల వీరేందర్ గౌడ్ ను హైదరాబాదులోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆయన ఛాంబర్ లో బాధ్యతలు స్వీకరించిన అనంతరం బుధవారం తెలంగాణ బిజెపి యువ నాయకులు బొల్లం దివాకర్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించారు. రాష్ట్ర స్థాయిలో పార్టీ ఎదుగుదలకు ప్రతి ఒక్కరూ తోడ్పాటును అందిస్తూ రాబోయే స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కృషి చేయాలని తుళ్ళ వీరేందర్ గౌడ్ సూచించినట్లు దివాకర్ గౌడ్ తెలిపారు.

## అన్నపూర్ణాదేవి అవతారంలో దుర్గమాత అమ్మవారు దర్శనం



**లింగాల,మేజర్ న్యూస్ :** దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు మూడవరోజు బుధవారం మండలంలో వైభవంగా కొనసాగాయి. మండల కేంద్రమైన లింగాలలోని మార్కెట్లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపాలలో కొలువుతీరిన దుర్గామాత అమ్మవారు అన్నపూర్ణ దేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీ కోదండ రామస్వామి ఆలయ అర్చకులు ధరూరు రామాచార్యులు మంత్రోచ్ఛరణల మధ్య సాంప్రదాయ రీతిలో నిర్వహించిన పూజల్లో బొమ్ము రాజయ్య, పుష్పవతి దంపతులతో పాటు భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. మండల కేంద్రమైన లింగాలతో పాటు వివిధ గ్రామాలలో మండపాలలో కొలువుతీరిన దుర్గ మాత విగ్రహాల వద్ద మహిళలు భక్తిశ్రద్ధలతో కుంకుమార్చన నిర్వహించి పూజలు చేశారు. ఉత్సవాలు ముగిసే వరకు పూజల్లో భాగస్వాములు అవుతూ ఆయా గ్రామాలలో యువకులు, చిన్నారులు అమ్మవారి దీక్ష తీసుకొని ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. మండపాల ఎదుట తీరొక్క పూలతో బతుకమ్మలు పేర్చి మహిళలు బొడ్డెమ్మలు ఆడుతూ సందడి చేశారు. చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

## మత్స్య రవాణా ప్రాసెసింగ్ కేంద్రం ఏర్పాటుకు స్థలం పరిశీలన. - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**పెబ్బేర్ మేజర్ న్యూస్ :** అంతర్జాతీయ మత్స్య రవాణా, ప్రాసెసింగ్ కేంద్రం ఏర్పాటుకు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి స్థలం పరిశీలించారు. బుధవారం పెబ్బేరు మండలం వై షాకాపూర్ గ్రామ శివారులోని సర్వే నెంబరు 163, 162, 143 లో గల పది ఎకరాల ప్రభుత్వ భూమిని తహసిల్దార్ మురళి గౌడ్ చూయించారు. కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలో చేపల రవాణా, హెూల్ సేల్ మార్కెట్ యూనిట్ ను వనపర్తి జిల్లాకు మంజూరు కాగా అందుకు అవసరమైన స్థలాన్ని ఆయన పరిశీలించారు. అదేవిధంగా మహిళా సంఘాల సభ్యులకు పెట్రోల్ బంకు ఏర్పాటు కొరకు పెబ్బేరు మండలం తోమాల పల్లి శివారులో జాతీయ రహదారి పక్కన స్థలం పరిశీలించారు. సర్వే నెంబర్ 104 లో ఖాళీగా ఉన్న 30 గుంటల ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించారు. మహిళా సంఘాలకు పెట్రోల్ బంక్ లాభదాయకంగా ఉండే విధంగా అన్ని రకాలుగా అనువైన స్థలాన్ని పరిశీలిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో మురళీ గౌడ్. గిరిదావరి రాఘవేందర్ జిపిఓ సురేందర్ తదితర బృందలు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి జూనియర్ షూటింగ్ బాల్ పోటీలలో విజేతగా నిలిచిన జోగులాంబ గద్వాల జిల్లా టీమ్



**గద్వాల మేజర్ న్యూస్ :** ఈ నెల 22నుండి 24 వరకు మహబూ బాబాద్ జిల్లా నెల్లికుదురులో జరిగిన రాష్ట్రస్థాయి జూనియర్ షూటింగ్ బాల్ పోటీలలో హెూరా హెూరీగా తలపడి మొత్తం 33 జిల్లాలలో జరిగిన పోటీలలో జోగుళాంబ గద్వాల జిల్లా టీమ్ విజేతగా నిలిచింది. ఈ సందర్భంగా క్రీడాకారులు మాట్లాడుతూ క్రీడాకారుల ఆర్థిక పరిస్థితులను సహృదయంతో అర్థం చేసుకొని ప్రోత్సహించిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందిన్నే గౌరవ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు విజయభాస్కర్ కి, సహచర ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు, సహకరించిన గ్రామ పెద్దలకు, మిత్రులకు అందరికీ మరీ మరీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు. ఈ రాష్ట్రస్థాయి తొలి విజయాన్ని అందించిన క్రీడాకారులకు పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.

## గట్టు ప్రభుత్వ జూనియర్ కళాశాల లో జాతీయ సేవ పథకం ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**గద్వాల మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల యందు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ కే. ఎస్. డి. రాజు ఆధ్వర్యంలో జాతీయ సేవా పథకం ఆవిర్భావ వేడుకలు విద్యార్థుల సమక్షంలో ఘనంగా జరిగాయి ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ కె.ఎస్.డి రాజు మాట్లాడుతూ జాతీయ సేవా పథకం 1969 సంవత్సరంలో ప్రారంభించబడిందని సంఘ సేవ విద్యార్థుల బాధ్యత అని ఒక మనిషి మరొక మనిషికి సహక రించడం మానవతాలక్షణం అని పరస్పర సహకారం పరోపకారం అనేవి సంఘ సేవలో భాగమని విద్యార్థులకు సూచించారు 1964- 66 లో కొఠారి కమిషన్ నివేదిక ప్రకారం 1969 సెప్టెంబర్ 24 అప్పటి విద్యాశాఖ మంత్రి డాక్టర్ వి.కే.ఆర్.వి .రావు 37 విశ్వవి ద్యాలయాల లో జాతీయ సేవా పథకం కార్యక్రమాన్ని ప్రారంభించారు అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులను ఈ పథకం అమలు చేయాలని కోరారని విద్యార్థులకు వివరించాడు కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు బిస్కెట్లు పంపిణీ చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ కె.ఎస్.డి రాజు లెక్చరర్స్, శ్రీదేవి, నెనవతులాలు, అయేషా, రాఘవేంద్ర, జయరాజ్, మహేష్, భరత్, సుప్రజ మరియు నాన్ టీచింగ్ సిబ్బంది మోహన్, నరసింహ,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

### శరన్నవరాత్రి ఉత్సవాల్లో అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు..



**మక్తల్ మేజర్ న్యూస్ :** పట్టణ కేంద్రంలో వెలిసిన వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో 20వ దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం అమ్మవారిని లలితా దేవి అలంకరణలో అలంకరించి శేష వాహనంపై ఊరేగించారు.అంతకు ముందు అమ్మవారికి అభిషేకం, కుంకుమార్చన చేపట్టి బతుకమ్మ వేడుకల్లో మహిళలు పాల్గొన్నారు. సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా అష్టలక్ష్మి అవతారాల్లో శిరీష, వడ్వాట్ సుజాత, అగ్లర్ రేఖ, కీర్తి, నిర్మల, కావ్య, పార్వతి, దీక్షిక చేసిన నృత్య ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. అనంతరం కల్వాల్ ప్రసన్న బృందం ఆధ్వర్యంలో వెంకటేశ్వర స్వామి భక్తి గీతం, దీపాలతో చేసిన నృత్య ప్రదర్శన అలరించింది.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు కట్టా సురేష్ గుప్తా, ఛైర్మన్ శ్రీనివాస్ గుప్తా, మనసాని వెంకటేష్, భాస్కర్, ఆర్యవైశ్య సంఘం సభ్యులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### శక్తి పీఠం లో అన్నపూర్ణదేవి రూపంలో దర్శనమిచ్చిన అమ్మవారు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట శక్తి పీఠం ఆధ్వర్యంలో మూడో రోజు శ్రీ దేవి శరన్నవరాత్రి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరిగాయి.శక్తి పీఠంలో శ్రీ దేవి శరన్నవరాత్రి బ్రహ్మోత్సవాలలో భాగంగా మూడవ రోజు శ్రీ అన్నపూర్ణా దేవిగా అమ్మవారు దర్శనమిచ్చిననిచ్చారు. ఉత్సవాల్లో భాగంగా బుధవారం శ్రీ గాయత్రీ దేవికి అష్టోత్తర శతనామాలతో కుంకుమా ర్చన నిర్వహించారు. అనంత రం అన్నపూర్ణ హెూమం జరిపారు.ఈ హెూమంలో దూడం అనిత సురేష్ దంపతులు,తెలుగు సీరియల్ నటి ఉషశ్రీ పాల్గొన్నారు. పూజా క్రతువులు శక్తి పీఠం ట్రస్ట్ సభ్యులు ప్రముఖ కృష్ణ యజుర్వేద స్మార్త పండితు లైన బ్రహ్మశ్రీ ఉట్కూర్ విభావ సు పురోహిత్ అగ్నిహెూత్రి మార్గదర్శనములో జరిగాయి.అనంతరం భక్తులకు అన్నదానం చేశారు.మూడో రోజు ఉత్సవాల్లో భక్తులు అశేషంగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# కొత్తపల్లి జూరాల మీదుగా హై లెవల్ బ్రిడ్జి నిర్మించాలి



**గద్వాల టౌన్ మేజర్ న్యూస్:** కొత్తపల్లి జూరాల మీదుగా హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని మాజీ జడ్పీ చైర్ పర్సన్ గద్వాల నియోజకవర్గ ఇంచార్జి సరితకు కొత్తపల్లి, గుంటిపల్లి, రేకులపల్లి,చెనుగోనిపల్లి,మదనపల్లి,శెట్టి ఆత్మకూరు, వివిధ గ్రామాల ప్రజలు వినతి పత్రం అందజేశారు. కొత్తపల్లి జూరాల మీదుగా కాక వేరే ప్రాంతంలో నిర్మించినట్లుతే 24 కిలోమీటర్ల దూరం అధికంగా ప్రయాణించాలని,ఇట్టి రోడ్డును కొత్తపల్లి,జూరాల నిర్మించిన అతి తక్కువ 10 కిలోమీటర్ల వరకు అనుకూలం అవుతుందని అంతే కాక నిర్మాణ వ్యయంలో 30 శాతం వరకు తగ్గుతుందని ప్రజలు వివరించారు. గద్వాల నుంచి హైదరాబాద్ ప్రయాణం చేసేందుకు గాను 24 కిలోమీటర్లు దూరం తగ్గి ఒక గంట అధ అయితుందని,అలాగే గద్వాల,ఆత్మకూరు ల మధ్య కొత్తపల్లి, జూరాల వరకు ప్రస్తుతం ఉన్న రోడ్లను ఉపయోగించడం ద్వారా అధికం చేయనవసరం లేదని,రోడ్డు నిర్మాణానికి అదనంగా సరిపడు ప్రభుత్వం నిబంధనల ప్రకారం రైతులందరు భూములు ఇచ్చుటకు సిద్దంగా ఉన్నామని తెలిపారు. మాపై మా ప్రాంత అభివృద్ధిపై దయవుంచి గత కొన్ని ఏళ్లుగా వివక్షతకు గురౌతున్న మా ప్రాంతం గద్వాల, ఆత్మకూరు వయా కొత్తపల్లి జూరాల మీదుగా చేయించి నిర్మించాలని తెలిపారు. గ్రామస్థుల విజ్ఞప్తి మేరకు ప్రభుత్వంతో సంబంధిత శాఖ మంత్రివర్యులతో మట్లాడి వనపర్తి జిల్లా ఆత్మకూరు గద్వాల జిల్లా వయా కొత్తపల్లి మీదుగా మంత్రాలయం వరకు జాతీయ రహదారి ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని సరిత గ్రామస్థులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో పాటు కొత్తపల్లి, గుంటిపల్లి, రేకులపల్లి,చెనుగోనిపల్లి,మదనపల్లి,శెట్టి ఆత్మకూరు, అగ్రహారం మరియు గద్వాల ప్రాంత ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వైన్స్ షాపుల్లో గౌడలకు 25% కేటాయించాలి : జిల్లా కన్వీనర్ బిజ్వార్ మహేష్ గౌడ్



**ఊట్కూర్ మేజర్ న్యూస్ :** తెలంగాణ కల్లుగీత కార్మికుల సమస్యలను ప్రభుత్వం తక్షణం పరిష్కరించాలని జిల్లా కన్వీనర్ బిజ్వార్ మహేష్ గౌడ్ డిమాండ్ చేశారు. బుధవారం మండల పరిధిలోని బిజ్వార్ గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన విధంగా వైన్స్ షాపులలో గౌడలకు కేటాయింపును 15 శాతం నుండి 25 శాతానికి పెంచాలని కోరారు.మహేష్ గౌడ్ మాట్లాడుతూ, వ్యక్తులకు కాకుండా గౌడ గీత సొసైటీలకే షాపులు కేటాయించాలని ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆయన ఇంకా మాట్లాడుతూ గత సంవత్సరం తాటి చెట్లపైనుండి పడి ప్రమాదాలకు గురైన 710 కుటుంబాలకు మంజూరైన రూ.12 కోట్లు 8 లక్షల ఎక్స్ గ్రేషియా నిధులను ఇంతవరకు విడుదల చేయకపోవడంతో బాధిత కుటుంబాలు దారుణ పరిస్థితుల్లో ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వం వెంటనే నిధులను విడుదల చేసి బాధితులకు ఆర్థిక సహాయం అందించాలని కోరారు.అలాగే ప్రతి జిల్లా కేంద్రంలో నీరా, తాటి ఉత్పత్తుల ఆధారంగా పరిశ్రమలు ఏర్పాటు చేయడం ద్వారా కల్లుగీత కార్మికులకు శాశ్వత ఉపాధి అవకాశాలు కల్పించాలని, ఇందుకోసం గీత సొసైటీలకు కనీసం ఐదు ఎకరాల భూమిని కేటాయించాలని ఆయన ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో గౌడ సంఘం నాయకులు నారాయణ గౌడ్, వెంకప్ప గౌడ్, రవి గౌడ్, నరసింహ గౌడ్, సురేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# చెరువుల తలపిస్తున్న అమరవాయి రోడ్డు

**- ప్రజలు విష జ్వరాల బారిన పడుతున్న పట్టించుకోని అధికారులు...**



**మల్దకల్ మెజర్ న్యూస్:** జోగులంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల పరిధిలోని అమరవాయి గ్రామంలో గత కొన్ని రోజుల నుండి కురిసిన వర్షాల వల్ల 8వ వార్డులో ఎస్సీ కమ్యూనిటీ హాల్, వాటర్ ట్యాంక్ మధ్యలో రోడ్డు చెరువులను తలపిస్తుంది. కురిసిన కొద్దిపాటి వర్షానికి సైడ్ కాలువలో లేకపోవడంతో నడిరోడ్డు మీద వర్షపు నీరు నిలబడుతుంది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతాం డ్రైనేజీ తదితర సమస్యలను లేకుండా ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాటలకే పరిమితం అవుతుందని, డ్రైనేజీ సమస్యలను పట్టించుకోవడంలేదని ఆ కాలనీవాసులు వాపోతున్నారు. వర్షపు నీరు నిలిచిపోవడం వల్ల కాలనీవాసులకు రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఈ విషయంపై మండల అధికారులకు గ్రామ పంచాయతీ కార్యదర్శి కి తెలియజేసిన కానీ పట్టించుకోవడంలేదని గ్రామస్తులు తెలిపారు. పంచాయతీ కార్యదర్శి చుట్టప్ప చూపుగా పంచాయతీ కార్యాలయంకు వస్తాడే కానీ కాలనీలో సమస్యలను గాలికి వదిలేస్తున్నాడు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు తెలిపారు.ఇండ్ల మధ్యలో వర్షపు నీరు నిలిచిపోవడంతో నడవడానికి ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. జూలై నెలలో కురిసిన వర్షం నీరు నిల్వ ఉండడంతో వాసన కొడుతుందని, రాత్రి వేళలో నీరు నిల్వ ఉండడంతో దోమల బెడద ఎక్కువ ఉంటుందని తద్వారా దోమకాటు వలన విష జ్వరాలు ప్రబాలే అవకాశం ఉంటుందని అమరవాయి ఎనిమిదో వార్డులో ప్రజలు వాపోతున్నారు.అధికారులు వెంటనే స్పందించి రోడ్డుమీద వర్షపు నీరు నిలవకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

## పెండింగ్ కేసులను త్వరగా పరిష్కరించాలి - బి ఎస్పీ యోగేష్ గౌతం



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** జిల్లాలో పెండింగ్ కేసులను త్వరగా పరిష్కరించాలని జిల్లా ఎస్పి.యోగేష్ గౌతం ఆదేశించారు.బుధవారం ఎస్పీ పోలీస్ అధికారులతో నెలవారి నేర సమీక్ష సమావే శం నిర్వహించి పెండింగ్ కేసు లను తగ్గించాలని, ప్రాపర్టీ నేరాల నియంత్రణపై దృష్టి సారించాలని, ముందస్తు నేరాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని, ప్రజలకు మెరుగైన సేవలు అందించాల నిఆదేశించారు.సమావేశంలో ఎస్పి మాట్లాడుతూ కేసు నమోదైన వెంటనే నిందితుల ను అరెస్టు చేయాలి, నింది తులను అరెస్టు చేసే విషయం లో ఎలాంటి జాప్యం ఉండకూ డదన్నారు.లాంగ్ పెండింగ్ కేసులు త్వరగా డిస్పోజల్ చేయాలి, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి తగు జాగ్ర త్త చర్యలు తీసుకోవా లన్నా రు. ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వారి సమస్యను పరిష్కరించాలి, రాబోవు స్థానిక సంస్థల ఎన్ని కల సందర్భంగా ఎన్ఫోర్స్మెం ట్ విధులు నిర్వహించాల న్నారు. లాంగ్ పెండింగ్ కేసులు త్వరగా డిస్పోజల్ చేయాలి. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి. పెండింగ్ లో ఉన్న కేసులలో అన్ని కోణాలుల్లో పరిశోధన చేసి కేసులు ఫైనల్ చేయాలని సూచించారు. దొంగతనాల నివారణ గురించి ప్రత్యేక చర్యలు చేపట్టాలి రాత్రి సమయాలలో బ్లూ కోల్ట్స్, పెట్రో కార్ అధికారులు సిబ్బంది నిరంతరంగా విధులు నిర్వహించాలి. డయల్ 100 కాల్ రావాలి వెంటనే రెస్పాండ్ అయి సాధ్యమైనంత త్వరగా సంఘటన స్థలానికి వెళ్లి సమస్యలు పరిష్కరించాలని సూచించారు.నాన్ బేలబుల్ వారెంట్ సాధ్యమైనంత త్వరగా ఎగ్జిక్యూట్ చేయాలని సూచించారు. రోడ్డు ప్రమా దాల గురించి రోడ్ సేఫ్టీ కమి టీ, సంబంధిత డిపార్ట్మెంట్ అధికారులతో రోడ్డు ప్రమా దాలు జరిగే ప్రదేశాలను సందర్శించి నివారణ చర్యలు తీసుకోవాలని సూచించారు ప్రతిరోజు ఉదయం సాయం త్రం విజబుల్ పోలీస్ సింగ్ విధులు నిర్వహించాలన్నారు. యంఓ అపెండర్స్, సస్పెక్టు, కేడీలు, డిసీలు, రౌడీలు, పై నిఘా ఉంచి వారి యొక్క కదలికలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని సూచించారు. సీసీటీఎన్ఎస్ లో ఎఫ్ఐఆర్, సిడిఎఫ్, పార్ట్ వన్, పార్ట్ టూ, రిమాండ్ డైరీ, చార్జిషీట్ సీసీ నెంబర్ డాటా ను ఏరోజు కారోజు ఎంట్రీ చేయాలని సూచిం చారు. ఈ సమావేశంలో డీఎస్పీ లు నల్లపు లింగయ్య, మహేష్, సి ఐ లు శివశంకర్, రామ్ లాల్, రాజేందర్ రెడ్డి, సైదులు, ఎస్సై రాజు, భాగ్య లక్ష్మీ రెడ్డి, విజయ్ కుమార్, రాము, బాలరాజు, అశోక్ బాబు, గాయత్రి, రేవతి, స్టేషన్ రైటర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్పి ని కలిసిన పోక్సో పిపి



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట జిల్లా ఫోక్సో ప్రత్యేక కోర్టుకు నూతన పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా నియమితు లైన బి.ప్రభాకర్ బుధవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ యోగేష్ గౌతమ్ పూల మొక్క అందించి మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ నూతన పిపి ని ఆహ్వానించి అభినందనలు తెలియజే శారు. భవిష్యత్తులో జిల్లా లోని ఫోక్సో కేసుల విచారణ లో పోలీసులు ప్రాసిక్యూషన్ విభాగం సమన్వయంతో వేగవంతమైన న్యాయం అందించేందుకు అవసరమైన సహకారం అందించనున్నట్లు తెలిపారు. పోలీస్ శాఖ ప్రాసిక్యూషన్ విభాగం మధ్య సమన్వయం ద్వారా చిన్నారు లపై నేరాల నిరోధం బాధితు లకు న్యాయం అందించ డంలో కృషి చేయాలని తెలిపారు.

## ఫింగర్ ప్రింట్స్ డివైస్ తో తనిఖీలు



**మక్తల్ మేజర్ న్యూస్ :** యస్ పి,యోగేష్ గౌతమ్ ఐపియస్ ఆదేశాల మేరకు ముందస్తు నేరాల నియంత్రణలో భాగంగా మక్తల్ టౌన్, బస్టాండ్ లో దసరా పండుగ రద్దీని దృష్టిలో ఉంచుకుని ప్రజల ఆస్తి రక్షణ, దొంగతనాల నివారణ లక్ష్యంగా పోలీసులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించడం జరిగిందని యస్ ఐ, వై.భాగ్యలక్ష్మిరెడ్డి తెలిపారు.బుధవారం మక్తల్ బస్టాండు ప్రధాన చౌరస్తాలలో మక్తల్ పోలీసులు ఆనంద్, శ్రీహరి లు అకస్మికంగా ఫింగర్ ప్రింట్స్ డివైస్ తో తనిఖీలు నిర్వహించడం జరిగింది.అనుమానాస్పదంగా సంచరిస్తున్న వ్యక్తులను తగిన రీతిలో పరిశీలించి, ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ ఫింగర్ ప్రింట్ డివైస్ తో వ్యక్తుల వేలిముద్రలు సేకరించి క్రిమినల్ రికార్డులతో సరి పోల్చారు. పౌరులు ఎటువంటి అనుమానాస్పద వ్యక్తులు గమనించిన వెంటనే లోకల్ పోలీసులకు లేదా డయల్ 100 కి సమాచారం ఇవ్వాలని పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

### నేడు వికలాంగులు / చేయూత పెన్షన్ దారుల ఛలో మక్తల్



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** చేయూత పెన్షన్ దారుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో నిర్వహించబోయే చలో మక్తల్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంఆర్పీఎస్ దామరగిద్ద మండల అధ్యక్షులు బొంబాయి రాములు పిలుపునిచ్చారు.ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ రానున్నారన్నారు. మండల కేంద్రంలోని వివిధ రకాల పెన్షన్ దారులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.ఇట్టి కార్యక్రమంలో ఇంచార్జ్ జీకే వెంకటప్ప ఆనంద్ గజాలప్ప, లక్ష్మణ్ వెంకటప్ప తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వానికి హిందూ పండగలంటే వ్యాపారమా..?



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ ప్రభుత్వం హిందువుల పండుగలనే లక్ష్యంగా చేసుకుని ఆర్టీసి చార్జిల్లో అదనపు చార్జీలు వసూలు చేస్తు వ్యాపారం చేస్తున్నదని నారాయణపేట జిల్లా ఓబీసీ మోర్చ నాయకుడు బాల్ రాజ్ యాదవ్ ఒక ప్రకటనలో విమర్శించారు.స్పెషల్ బస్సుల పేరుతో 50 శాతం పైగా బస్ చార్జీల పెంచిందనీపాత జీవోల ప్రకారమే పెంచుతున్నమంటూ అసంబ ద్ధ వాదనలు చేయడం విడ్డూ రమని అన్నారు. పండు గల సమయంలో ప్రయాణి కుల సౌకర్యం కోసం ప్రత్యేక బస్సులు నడపడం ప్రభుత్వ బాధ్యత కాదా అని ప్రశ్నిం చారు. టీజీఎస్ ఆర్టీసీ వితం డ వాదానికి స్పందించని కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఆడపడుచుల బతుకమ్మ పండుగను భారంగా మార్చిం దనిఅన్నారు.హిందూ పండు గలున్న ప్రతీ సారి ఆర్టీసీ స్పెష ల్ సర్వీసుల పేరుతో 50 శాతం పైగా చార్జీలు పెంచడం దుర్మార్గపు చర్య అని గతంలోను బి ఆర్ ఎస్ ప్రభుత్వం హిందూ పండగల సమయంలో ఆర్టీసీ చార్జీలు పెంచింది అని అన్నారు.కాంగ్రెస్,బి ఆర్ ఎస్ పార్టీలు హిందూ వ్యతిరేక పార్టీలను ప్రజలు గుర్తించాలని కోరారు.

## ఊట్కూర్‌లో నవరాత్రి ఉత్సవాల్లో భక్తులకు చంద్రఘంట అవతారంలో అమ్మవారి దివ్య దర్శనం



**ఊట్కూర్ మేజర్ న్యూస్ :** ఊట్కూర్ మండల కేంద్రంలోని భవాని మందిరంలో శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. బుధవారం మూడవ రోజు అమ్మవారు చంద్రఘంట దేవి రూపంలో భక్తులకు దివ్య దర్శనం ఇచ్చారు. అమ్మవారి దర్శనంతో భక్తులు ఆనందభరితులయ్యారు. ఈ సందర్భంగా ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించగా, అనంతరం తీర్థప్రసాదాలను భక్తులు స్వీకరించారు. కార్యక్రమాన్ని ఎస్ఎస్కె సమాజ్ అధ్యక్షులు అశోక్ కుమార్ చౌదరి, ఉపాధ్యక్షులు రాధా ప్రకాష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. పూజా కార్యక్రమంలో ఎస్ఎస్కె సమాజ్ సభ్యులు, దీక్షలు తీసుకున్న యువతీ యువకులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. నవరాత్రి తొమ్మిది రోజులపాటు అమ్మవారు వివిధ అవతారాల్లో భక్తులకు దర్శనమిస్తూ ఆధ్యాత్మిక విశ్వాసాన్ని బలోపేతం చేస్తారని అర్చకులు తెలిపారు. చంద్రఘంట అవతారంలో అమ్మవారు ధైర్యం, తేజస్సుకు ప్రతీకగా పూజించబడతారు. అమ్మవారి ఆశీస్సులతో భక్తులు జీవిత సవాళ్లను అధిగమించి శాంతి, ఆనందాలను పొందుతారని తెలిపారు

## కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి



**మక్తల్ మేజర్ న్యూస్ :** గ్రామపంచాయతీ కార్మికుల మూడు నెలల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ అనుబంధం టియుసిఐ జిల్లా అధ్యక్షులు కిరణ్ అన్నారు. పట్టణ కేంద్రంలోని ఎంపీడీవో కార్మాంయాలయం ముందు ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి గ్రామపంచాయతీ వర్కర్ యూనియన్ సంఘం మండల అధ్యక్షులు నరసింహ అధ్యక్షత వహించగా టియుసిఐ జిల్లా అధ్యక్షులు ఎస్ కిరణ్ , టిసిఐ జిల్లా కోశాధికారి కొలిమి రాములు లు మాట్లాడుతూ... గ్రామపంచాయతీ కార్మికులకు మూడు నెలల పెండింగ్ జీతాలు వెంటనే ఇవ్వాలని కిరణ్ డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ వర్కర్స్ కు కనీస వేతనం 19000 లు వర్తింపజేయాలని ఆపై రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 30 శాతం పిఆర్సి అమలు చేయాలన్నారు.గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల వాటర్ మాన్ కారోబార్ డ్రైవర్ సిఫార్సులు బిల్ కలెక్టర్లు తదితరుల వర్కర్స్ తమ హెూదాను తీసేసి మల్టీపర్పస్ వర్కర్లుగా 2019 నుంచి గుర్తిస్తూ అందరికీ ఒకే విధంగా రూపాయలు 8500 వేతనాలు ఇస్తూ చట్టం ప్రకారం వేతనాలు ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం ఉల్లంఘించిందని ప్రభుత మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలన్నారు.సుప్రీం కోర్టు హైకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలన్నారు పిఆర్సి కమిషన్ సూచించిన ఈ విధంగా కనీస వేతనం 19,000 లు బేసిక్ వేతనాలు గా నిర్ణయించి వీటిపై 30 శాతం పిఆర్సి అమలు చేయాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పిఆర్సి అమలు చేసీ వివిధ డిపార్ట్మెంట్ లింకు జీవోలు జారీ చేస్తుంది కానీ గ్రామపంచాయతీ వర్కర్స్ కు పిఆర్సి అమలు చేస్తున్నట్టు నేటికి ప్రకటించలేదని రాష్ట్ర ప్రభుత్వం జారీచేసిన కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ జీవో 60 ప్రకారం అయినా ప్రస్తుతం గ్రామపంచాయతీ వర్కర్స్ వివిధ కేటగిరీలో విభజించి కొత్త వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేటగిరి ఒకటి ప్రకారం 15600, కేటగిరి రెండు ప్రకారం 19500, కేటగిరి మూడు ప్రకారం 22760, రూపాయలు చెల్లించాలన్నారు. గ్రామపంచాయతీ లో పనిచేసే కార్మికులకు కనీస వేతనాలు లేకపోవడం సిగ్గుచేటు అన్నారు. పనిచేస్తూ చనిపోతే ఆ కుటుంబాలకు గ్రట్యుటీగాని ఇన్సూరెన్స్ కానీ అమలు కావడం లేదు తక్షణమే ఇన్సూరెన్స్ అమలు చేయాలి కార్మిక హక్కుల కోసం కార్మికులు ఉద్యమించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి నరేష, వెంకటయ్య, నర్సింలు, చంద్రయ్య, లక్ష్మి , మారుతి,ఆంజనేయులు, రాము, మల్లేష్, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ కార్మికుల పెండింగ్ జీతాలు వెంటనే చెల్లించాలి

**దామరగిద్ద మేజర్ న్యూస్ :** తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ టి యు సి ఐ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్మికులకు మూడు నెలలుగా పెండింగ్ జీతాలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేస్తూ దామరగిద్ద మండల ఎంపీడీవో కార్యాలయం ముందు టి యు సి ఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి ఎంపీడీఓ సాయిలక్ష్మి కి వివిధ డిమాండ్ లతో కూడిన వినతిపత్రం ఇవ్వడం జరిగిందని, ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బి. నరసింహ, పి వై ఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దింటి రామకృష్ణ మాట్లాడుతూ గ్రామపంచాయతీ వర్కర్స్ కు కనీస వేతనం 19000 లు వర్తింపజేయాలని ఆపై రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 30 శాతం పిఆర్సి అమలు చేయాలన్నారు.గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలన్నారు.

## గుంతలు తీశారు..వదిలేశారు!

- కాలనీవాసులు ఇక్కట్లు.
- వర్షాకాలంలో అండర్ డ్రైనేజీ పనులు.
- రాకపోకలకు అంతరాయం, కాలనీ మొత్తం గుంతలే..



**కోస్గి మేజర్ న్యూస్:** కోస్గి పట్టణంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అండర్ డ్రైనేజీ నిర్మాణం కోసం తీసిన గుంతల వల్ల కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.గత కొన్ని రోజులుగా పట్టణంలోని వివిధ కాలనీల లో అండర్ డ్రైనేజీ వ్యవస్థ ను ఏర్పాటు చేస్తున్నారు.రెండు నెలలుగా పనులు చేస్తున్న అసంపూర్ణగా పనులు చేస్తూ ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్న పట్టించుకోవడం లేదు. ప్రతి వార్డులో అంతర్గత రహదారులు తవ్వి డ్రైనేజీ పైపులు వేసిన మిషన్ భగీరథ పైపులు తెగిపోయి వృధాగా తాగే నీరు రోడ్లపై పారుతున్నాయి.డ్రైనేజీ పైపులైన్లను వేసి మ్యాన్ హెూల్ నిర్మాణం ఇంకా పూర్తి కాకపోవడం రాకపోకలకు ఇబ్బందులు కలుగుతున్నాయి.త్వరితగతిన డ్రైనేజీ నిర్మాణ పనులు పూర్తి చేయాలని కాలనీల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## వృద్ధాశ్రమం,బాలసదన్ ను తనిఖీ చేసిన సీనియర్ సివిల్ జడ్జి



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట పట్టణంలోని బారం బావి దగ్గర ఉన్న వృద్ధాశ్రమం బాల సదనం హెూమ్ లను బుధవా రం సీనియర్ సివిల్ జడ్జి విం ధ్యా నాయక్ ఆకస్మిక తనకి చేశారు. ఈ సందర్భంగా అందరు హెూమ్ లో ఉన్నారా లేదా అని హాజరు పట్టికను పరిశీలించారు. సీనియర్ సిటిజన్ల సంక్షేమానికి అవస రమైన చర్యలు తీసుకోవాలని న్యాయమూర్తి ఆదేశించారు. వృద్ధులని ఆరోగ్య సమస్యలు అడిగి తెలుసుకున్నారు. హెూమ్ లో ఉన్న సిబ్బందితో మాట్లాడుతూ వృద్ధులకి, పిల్లలకి ఎలాంటి సమస్యలు ఉన్నా సంబంధిత అధికారికి వెంబడే తెలియజేయాలని సిబ్బందిని ఆదేశించారు. రోజు ఆహార దిన పట్టికను అడిగి వసతులను, దిన వస్తువులను ఆహార ధాన్యాల నాణ్యత,త్రాగు నీరు, పరిశు భ్రత, రిజిస్టరు లను, సీసీటీవీ పోటేజినిలను, మూవ్మెంట్ రిజిస్టట్, ఆఫీస్ ఆర్డర్స్ ప్రకారం అడ్మిషన్ తీసుకుంటు న్నారా, ఆఫీసర్ ఆర్డర్ ప్రకారము సంబంధించిన వాళ్ళకు అప్పచెపుతున్నారా లేదా అని రిజిస్టర్లు పరిశీలించారు. వచ్చిన సరుకులు, రైస్ క్వాంటిటీ రిజిస్టర్ లో వ్రాస్తున్నారా, డైలీ డైరీ, రిజిస్టటర్స్, గవర్నమెంట్ వాళ్ళు ఇచ్చిన మెనూ ప్రకారం పెడుతున్నారా లేదా, ప్రతి రోజు రోజు కూరగాయలు ఫ్రెష్ గా కొనుగోలు చేయమని సిబ్బందికి ఆదేశించారు. ఎప్పటికప్పుడు టాబ్లెట్స్, సిరాఫ్ లు ఎక్సపైరీ డేట్ చూసారు, బెడ్ చీట్స్, రూమ్స్, బాత్రూమ్, వాష్రూమ్స్ ఎప్పటికప్పుడు క్లీన్ గా ఉంచాలని సిబ్బందికి ఆదేశించారు. లైట్స్ ఫాన్స్ వర్కింగ్ లో ఉన్నాయ చూసారు. ఏలాంటి వస్తువు లు తీసుకున్న తగిన బిల్లులు తీసుకొని రిజిస్టర్ లో ఎంటర్ చేయాలన్నారు, ఎలాంటి ఇబ్బందులు లేకుండా బాత్రూ మ్స్, బెడ్ రూమ్స్ క్లీన్గా ఉంచా లన్నారు. సొంత బంధువులు గాని మిగతా ఇంకెవరైనా ఉన్నారా తమ అవసరాలను అడిగి తెలుసుకున్నారు. చిల్డ్రన్స్ కి అరటిపండు , జమ, ఆపిల్, సపోటా పండ్ల ను అందజేశారు. సిబ్బందితో మాట్లాడుతూ వర్షాకాలం గనుక అన్ని విధాల 24 గంటలు అందుబాటులో ఉండి వాళ్లకి ఎలాంటి ఇబ్బంది కలగకుండా సొంత ఇంటి వాళ్ళ మాదిరి చూసుకోవాలని సిబ్బందినీ ఆదేశించారు.

## పెండింగ్ జీతాలు వెంటనే చెల్లించాలని కార్మికులు ధర్నా




**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** గ్రామ పంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ బుధవారం నారాయణపేట మండల పరిషత్ కార్యాల యం ముందు కార్మికులు తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూని యన్ టి యు సి ఐ ఆధ్వర్యం లో ధర్నా నిర్వహించారు. గ్రామపంచాయతీ కార్మికులకు మూడు నెలల పెండింగ్ జీతాలు వెంటనే ఇవ్వాలని ఎంపీడీవో సుదర్శన్ కు వివిధ డిమాండ్ లతో కూడిన వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా జరిగిన ధర్నాలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ టి యు సి ఐ జిల్లా ఉపాధ్యక్షులు బి. నర సింహ, మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికుల మూడు నెలల పెండింగ్ జీతాలను వెంటనే చెల్లించాలి అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికులు రాజు, వెంకటయ్య, కృష్ణ య్య, భీమ్ శప్ప, అశోక్, సాయిబాబా, మల్లేష్, గోపాల్ నాయక్, సిద్ధి లక్ష్మి, లక్ష్మమ్మ, కథలప్ప, మహేష్, శంకర్, బాలప్ప, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ కళాభవన్‌లో ఉర్దూ ఘర్ వద్దు



**మహబూబ్ నగర్,మేజర్ న్యూస్:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కళాభవన్ ప్రాంగణంలో ఎలాంటి ఇతర మతాలకు సంబంధించిన నిర్మాణాలు చేపట్టకూడదు. ఎమ్మార్పీఎస్ దక్షిణ తెలంగాణ అధ్యక్షులు మల్లెపూలు శ్రీనివాస్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి ఎమ్మెల్యే కి వినతిపత్రం అందించారు. మహబూబ్ నగర్ పట్టణ కేంద్రంలో అంబేద్కర్ కళాభవన్ నిర్మాణం జరిగింది. చుట్టుప్రక్కల ఉన్న ఖాళీ స్థలంలో ఎస్సీ స్టడీ సర్కిల్ సంక్షేమ వసతి గృహాలు కళాభవన్లో ఫంక్షన్ హాల్ ఏర్పాటు చేయుటకు గతంలో ప్రభుత్వం నిర్ణయించింది. కానీ ప్రస్తుతం ఆ యొక్క అంబేద్కర్ కళాభవన్ ప్రాంగణంలోని స్థలంలో కొంత భాగం దాదాపు 500 నుంచి 1000 గజాల వరకు ఉర్దూ ఘర్ నిర్మాణానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. అక్కడ 15 కోట్ల రూపాయల ప్రభుత్వ నిధులతో నిర్మాణం చేయుటకు ప్రయత్నం చేస్తున్నారు. అంబేద్కర్ కళా భవన్ లో మహనీయుల జయంతి ఉత్సవాలు, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు, పెళ్లిళ్లు జరుగుతాయి. కళా భవన్ ప్రక్కన ఉర్దూ ఘర్ నిర్మించడం వల్ల కళా భవన్ లో జరిగే కార్యక్రమాలకు, పార్కింగ్ కు చాలా ఇబ్బంది అవుతుంది. అదేవిధంగా మత పరమైన ఘర్షణ లు జరిగే అవకాశం ఉంటుందని ఎమ్మెల్యేకు తెలిపారు. కావున అక్కడ ఉర్దూ ఘర్ నిర్మాణం రద్దు చేసి, వారికి వేరే దగ్గర స్థలం కేటాయించి నిర్మాణం చేయాలని విన్నవించారు. ఈ కార్యక్రమం లో కె. శాంతి కుమార్, వెంకటేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

### భారీ వర్షాల వలన పంటలు నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ కు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రం



**ఉప్పునుంతల మేజర్ న్యూస్ :** అధిక వర్షాలు, భారీ వర్షాల వలన పంటలు నష్టపోయిన రైతాంగానికి పంట నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని సిపిఎం ఆధ్వర్యంలో అచ్చంపేట నియోజకవర్గం శాసనసభ్యులు ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ గారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అధిక వర్షాలు, భారీ వర్షాల వలన పంటలు నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని, పంట నష్ట పరిహారం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇవ్వాలని శాసనసభ అసెంబ్లీలో గౌరవ ఎమ్మెల్యే గారు మాట్లాడాలని సిపిఎం బృందం ఆధ్వర్యంలో కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు బాలస్వామి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

### మండల కాంప్లెక్స్ ఎదుట రోడ్డు మరమ్మతులు చేయాలి

**తెలకపల్లి మేజర్ న్యూస్ :** తెలకపల్లిమండల కాంప్లెక్స్ ఎదుట రోడ్డు మరమ్మతు చేయాలని ప్రజలు అధికారులను డిమాండ్ చేస్తున్నారు. కొంత కాలంగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా కాంప్లెక్స్ వద్ద బీటీ రోడ్డు కోతకు గురి అయింది, తహసిల్దార్, ఎంపీడీవో కార్యాలయాలకు వచ్చే ప్రజలు, బైకులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు, ఇప్పటికైనా అధికారులు స్పందించి వరద నీటి ప్రభావంతో కోతకు గురైన బీటీ రోడ్డును మరమ్మతు చేపట్టి ప్రజల రాక పోకలకు గల సౌకర్యం మెరుగు పరచాలని ప్రజలు చెప్తున్నారు.

## తెలకపల్లి పోలీస్ స్టేషన్ ని తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్




**తెలకపల్లి మేజర్ న్యూస్ :** నాగర్ కర్నూలు జిల్లా లో తెలకపల్లి పోలీస్ స్టేషన్ ని వార్షిక తనిఖీలో భాగంగా నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ తనిఖీ చేసి వివిధ రికార్డులను పరిశీలించి సిడి ఫైల్స్ మరియు వివిధ రికార్డ్స్ సక్రమంగా ఉన్నాయని తెలకపల్లి ఎస్ఐ ని ప్రశంసించారు. విలేజ్ పోలీస్ ఆఫీసర్లుగా ఉన్న కానిస్టేబుల్ అందరిని మీ మీ విలేజ్ వాళ్ళకి అందుబాటులో ఉండాలని ఎలాంటి విషయాలు ఉన్న మీ యొక్క సబ్ ఇన్స్పెక్టర్ కి తెలియజేయాలని చెప్పారు అలాగే తెలకపల్లి పోలీస్ ఆఫీసర్స్ అందరికీ దిశా నిర్దేశాలు చేయడం జరిగింది అలాగే తెలకపల్లి పోలీస్ స్టేషన్ నందు చెట్లను నాటడం జరిగింది ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ డిఎస్పి శ్రీనివాస్, సర్కిల్ ఇన్స్పెక్టర్ అశోక్ రెడ్డి తెలకపల్లి ఎస్ఐ నరేష్ పాల్గొన్నారు.

### వనపర్తి లోని 181 గ్రామాలు,వార్డులకు ప్రవాసిగా వెళ్లనున్న బిజెపి నాయకులు : బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ శ్రీ ఎన్. రామచంద్ర రావు ఆదేశం మేరకు ప్రధాని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ రెండు వరకు సేవా పక్షం 20 25 లో భాగంగా సెప్టెంబర్ 24 25 తేదీలలో అసెంబ్లీ నియోజకవర్గంలోని మండల స్థాయి నుండి రాష్ట్ర స్థాయి గల నాయకులు 8 మండలాల 141 గ్రామాల్లో గ్రామానికి ఒక నాయకుడు పెబ్బేరు,వనపర్తి మున్సిపాలిటీలోని 45 వార్డులలో వార్డుకు ఒక నాయకుడు 24వ తేదీ బుధవారం సాయంత్రం పార్టీ కేటాయించిన గ్రామాలు లేదా వార్డులకు చేరుకొని గ్రామాలు/ వార్డు పరిధిలోని బూత్ కమిటీ సభ్యులు అధ్యక్షులతో సీనియర్ నాయకులను కలిసి క్షేత్రస్థాయిలో పోలింగ్ బూత్ పరిస్థితి పరిశీలించడం అసంపూర్తిగా ఉన్న బూత్ కమిటీలను పూర్తి చేయడం మరియు రాబోయే స్థానిక ఎన్నికలలో వార్డు సభ్యులు సర్పంచు ఎంపీటీసీ మరియు జడ్పీటీసీగా పోటీ చేయబోయే అభ్యర్థుల జాబితాను సామాజిక వర్గాల వారీగా సేకరించి రాత్రికి ఒక కార్యకర్త ఇంటిలో భోజనం చేసి అక్కడే నిద్రించడం జరుగుతుంది. 25వ తేదీ గురువారం ఉదయం ఆ గ్రామంలోని నాయకులతో కలిసి వ్యాయామం యోగా సాధనాలు చేసిన అనంతరం భారతీయ జనతా పార్టీకి మాతృక ఐన భారతీయ జనసంఘ వ్యవస్థాపకులు ఏకాత్మ మానవతావాద సిద్ధాంతకర్త పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించి, మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందనిపేర్కొన్నారు. అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి చిన్నారులు మరియు గర్భిణీ స్త్రీల ఆరోగ్యానికి కేంద్ర ప్రభుత్వం చేపట్టిన పథకాలు అంగన్వాడీలలో వాటి అమలు గురించి చర్చించడం గ్రామంలోని ఆశా కార్యకర్తలను కలిసి కేంద్ర ప్రభుత్వం గ్రామాలలో ఇంటింటికి తిరిగి 19 రకాల వ్యాధులకు సంబంధించిన వివరాలు సేకరించి మండల స్థాయిలో వాటి నివారణకై హెల్త్ క్యాంపుల నిర్వహణ తీవ్ర వ్యాధులకు జిల్లా లేదా రాష్ట్ర స్థాయికి పంపించడం తదితర అంశాలపై చర్చ అదేవిధంగా గ్రామ పంచాయతీ కార్యదర్శి ని కలిసి కేంద్ర ప్రభుత్వం ద్వారా గ్రామాలలో అమలవుతున్న పథకాల యొక్క వివరాలను అమలుపై చర్చించనున్నారని బిజెపి జిల్లా అధ్యక్షులు డి. నారాయణ జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిరాజు ఒక ప్రకటనలో తెలియజేశారు.

## కట్టా రవికిషన్ రెడ్డి పై కలక్టర్ కు పిర్యాదు



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** మంగళవారం మహబూబ్ నగర్ మునిసిపాలిటీ మాజీ కౌన్సిలర్ కట్టా రవికిషన్ రెడ్డి మహబూబ్ నగర్ మునిసిపల్ కమిషనర్ టి.ప్రవీణ్ కుమార్ రెడ్డి కి మంగళవారం ఫోన్ చేసి అసభ్య పదజాలంతో దుర్భాషలాడాడని బుధవారం జిల్లా కలక్టర్ విజయేందిరా బోయి మరియు అడిషనల్ కలక్టర్ లోకల్ బోడి శివేంద్ర ప్రతాప్ లకు మునిసిపల్ కమిషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి మరియు మునిసిపల్ కార్యాలయం సిబ్బంది పిర్యాదు చేశారు. రవికిషన్ రెడ్డి ని కఠినంగా శిక్షించాలని పిర్యాదులో పేర్కొన్నారు.

### 18 నెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందించింది



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గత 18 నెలల కాలంలో ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందజేసి, ప్రతి పక్షాలకు తగిన గుణపాఠం చెప్పుతూనే ప్రజల మన్ననలను పొందిందని మాజీ ఎంపీపీ బండ పర్వతాలు అన్నారు, మాజీ ఎంపీపీ మేజర్ న్యూస్ తో మాట్లాడుతూ మహిళలకు రూ. 500 కే వంట గ్యాస్ సిలిండర్ అందజేయడం జరుగుతుందన్నారు, అదే విధంగా రైతు భరోసా, రైతు రుణమాఫీ, కొత్త రేషన్ కార్డులు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం, ఉచిత విద్యుత్ సౌకర్యం, ఇందిరమ్మ ఇండ్లు, మహిళా శక్తి, వరి ధాన్యం బోనస్ అందజేత, కుల గణనతో ఎస్సీ వర్గీకరణ, బీసీ రిజర్వేషన్, మెట్రో విస్తరణ, పేదలకు సన్న బియ్యం పంపిణీ, ప్రతి నియోజక వర్గానికి 3,500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు తదితర అనేక అభివృద్ధి కార్యక్రమాలతో ప్రజా పాలన కొనసాగుతుందని మాజీ ఎంపీపీ బండ పర్వతాలు పేర్కొన్నారు, రాష్ట్రంలో గత పది ఏండ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రజలకు ఒరిగింది ఏమీ లేదని మాజీ ఎంపీపీ ధ్వజమెత్తారు, ఇప్పటికైనా ప్రజలు వాస్తవాలు గుర్తించి కాంగ్రెస్ ప్రభుత్వ పాలనకు అండగా ఉన్నారని చెప్పారు, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పటం కడతారని అన్నారు బీ ఆర్ ఎస్ కు తగిన గుణపాఠం చెప్పనున్నారని మాజీ ఎంపీపీ బండ పర్వతాలు పేర్కొన్నారు.

### సరి హద్దులో ఎలాంటి అక్రమ రవాణా కు అవకాశం ఉండకూడదు జిల్లా ఎస్పీ శ్రీ టి. శ్రీనివాస రావు, ఐ పి ఎస్.



**కేటీ దొడ్డి మేజర్ న్యూస్ :** వార్షిక తనిఖీలలో భాగంగా జిల్లా ఎస్పీ %ఖు% దొడ్డి పోలీసు స్టేషన్ ను సందర్శించి సిబ్బంది యూనిఫామ్ టర్న్ ఔట్, స్టేషన్ రికార్డ్స్, పరిసరాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా %ఖు% దొడ్డి పోలీసు గౌరవ వందనం స్వీకరించిన అనంతరం స్టేషన్ పరిసరాల శుభ్రత, సిబ్బంది బ్యారక్స్, స్టేషన్ రికార్డుల మెంటేనేన్స్ ను పరిశీలించారు. సిబ్బంది కిట్ ఆర్టికల్స్ తనిఖీ చేస్తూ.. కిట్ ఆర్టికల్స్ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉన్న స్వాధీనం చేసుకున్న/ కేసులో ఉన్న వాహనాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. స్టేషన్ రికార్డు లను తనఖీ చేస్తూ ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తును చేయాలని, ఆస్తి సంబంధిత నేరాలకు సంబంధించి, అధిక నేరాలు జరుగుతున్న ప్రాంతాలను బ్లాక్ స్పార్ట్ లు గా గుర్తించి, పగలు, రాత్రి బీట్ డ్యూటీల ద్వారా నిఘా కట్టుదిట్టం చేయాలని సూచించారు. కర్ణాటక సరిహద్దు పోలీస్ స్టేషన్ గా ఉన్నందున ఎలాంటి ఇల్లీగల్ రవాణా జరుగకుండా చెక్ పోస్ట్ ల దగ్గర పటిష్ట నిఘా ఉండాలని ఎస్సై శ్రీనివాస్ కు సూచించారు. రిసేప్షన్ సిబ్బంది స్టేషన్ కు వచ్చిన ప్రతి దరఖాస్తును ఆన్లైన్ లో నమోదు చేయాలని, ఫిర్యాదిదారులతో మర్యాదగా మాట్లాడాలని అన్నారు. %ఖూ% అధికారులు గ్రామాలపై పూర్తి అవగాహనా ఉండాలని, రౌడీ షీటర్స్, సస్పెక్ట్ ల పై నిఘా ఉంచాలని, మరియు గ్రామాలలో తిరుగుతూ ప్రజలతో మమేకం అవ్వాలని, తద్వారా గ్రామాలలో ఎలాంటి సమాచారం కావాల్లన్న ముందస్తుగా తెలుసుకునేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. గ్రామాలలో అనుమానిత వ్యక్తులను పాపిలోన్ డివైస్ ను వినియోగించి, వేలిముద్రలను చెక్ చేస్తూ.. పాత నేరస్తులను గుర్తించాలని అన్నారు. నేరాల అదుపులో, జరిగిన నేరాలను ఛేదించడంలో ఉపయోగపడే సిసి కెమెరాల ప్రాధాన్యతను ప్రజలకు వివరిస్తూ.. ప్రజలే స్వచ్ఛందంగా సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకునే విధంగా అవగాహన కల్పించాలని అన్నారు. ఈ తనిఖీ లలో ఎస్పీ వెంబడి డి. ఎస్పీ మొగిలయ్య, గద్వాల సీఐ టంగాటూరి శ్రీను, ఎస్సై శ్రీనివాసులు ఉన్నారు.

## రైతులకు యూరియా కష్టాలు



**నవాబుపేట్ మేజర్ న్యూస్ :** రైతులకు యూరియా కష్టాలు తీరడం లేదు.అదను దాటుతున్నా యూరియా బస్తాలు అందక పోవడంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు.గంటల కొద్ది క్యూలైన్లలో నిలబడ్డప్పటికీ ఒక్క బస్తా యూరియా దొరకక అవస్థలు పడుతున్నారు.బుధవారం మండల కేంద్రానికి 480బస్తాలు,చౌదూరుకు 560యూరియా బస్తాలు రావడంతో వ్యవసాయాధికారులు యూరియా పంపిణీ చేపట్టారు.విషయం తెలుసుకున్న రైతులు పెద్ద ఎత్తున ఉదయం నుంచి క్యూలైన్లలో బారులు తీరారు.ఒక్కో రైతుకు ఒక్క బస్తా చొప్పున పంపిణీ చేసినట్లు మండల వ్యవసాయ అధికారి కృష్ణ కిషోర్ తెలిపారు.కాగా యూరియా అందని రైతులు తీవ్ర నిరాశతో వెళ్లిపోయారు.

## అన్నపూర్ణాదేవిగా శ్రీ మైసమ్మ దేవత



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మండల పరిధిలోని ప్రముఖ పర్వతాపురం మైసమ్మ అమ్మవారు.బుధవారం భక్తులకు శ్రీశ్రీశ్రీ అన్నపూర్ణాదేవిగా దర్శనం ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి,ఈవో నర్సింలు,ధర్మకర్తల మండలి సభ్యులు కాకర్లపహాడ్ గ్రామ పెద్దలు,ఆలయ సిబ్బంది రికార్డ్ అసిస్టెంట్ గోపాల్, మల్లేష్, రమేష్, అనసూయమ్మ, అంజి, వెంకటయ్య, భారతమ్మ, జంగమ్మ, భీమయ్య, శ్రీకాంత్ శర్మ, భార్గవ్ శర్మ,అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా బతుకమ్మ సంబరాలు



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** మండల మహిళాభివృద్ధి,శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో అంగన్వాడి సూపర్వైజర్స్ రాజరాజేశ్వరి,పారిజాతల ఆధ్వర్యంలో"పోషణ్ మాసం"పోషణ్ భీ,పఢై భీ"(పోషకంతో పాటు,చదువు కూడా)అనే అంశం పైన శిక్షణ కార్యక్రమం పూర్తి చేసుకున్న తర్వాత,ఎంపీడీవో కార్యాలయం ముందు మండల పరిధిలోని అన్ని గ్రామాల అంగన్వాడి టీచర్లు ఘనంగా బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల ఎంపీడీవో జయరాం నాయక్ హాజరయ్యారు.

## సౌత్ జోన్ ఆర్చరీ పోటీలకు క్రీడాకారుల ఎంపిక



**మహబూబ్ నగర్ పియూ మేజర్ న్యూస్ :** పాలమూరు యూనివర్సిటీ ఆర్చరీ పురుషుల విభాగంలో క్రీడాకారులను సౌత్ జోన్ మరియు అల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ టోర్నమెంట్లో పాల్గొనేందుకు ఎంపికలు నిర్వహించామని బుధవారం యూనివర్సిటీ పిడి డా వై .శ్రీనివాసులు తెలిపారు.పోటీలకు ఎంపికైన క్రీడాకారులు ఆర్ రవి పియు ,కె. ఆనంద్ ,కే.జగదీష్,ఓం ప్రకాష్,విష్ణు, మణికంఠ లు గురుకాశీ యూనివర్సిటీ పంజాబ్ లో అక్టోబర్ 24 నుండి 31 వరకు నిర్వహించే అల్ ఇండియా లెవెల్లో పాల్గొంటారు.పియు వీసీ ప్రొ శ్రీనివాస్ మాట్లాడుతూ,ప్రతిభా కనబర్చి విజయం సాధించి పియు ఖ్యాతిని పెంచాలని అన్నారు.క్రీడాకారుల ఎంపికలో పియు రిజిస్ట్రార్ పి.రమేష్ బాబు,ప్రొ కే సత్యభాస్కర్ రెడ్డి,డా ఎ.కరుణాకర్ రెడ్డి,డిస్ట్రిక్ట్ యూత్ స్పోర్ట్స్ ఆఫీసర్ శ్రీనివాస్,కోచ్ జ్ఞానేశ్వర్,మేనేజర్ అరుణ్ పాల్గొన్నారు.

## అన్నపూర్ణా దేవిగా దుర్గామాత



**కోయిల్ కొండ మేజర్ న్యూస్:** దుర్గామాత శరన్న నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మండలంలో ఉన్న శేరి వెంకటపూర్ గ్రామపంచాయతీ లోని జై భవాని అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుర్గామాత అన్నపూర్ణ దేవిగా గ్రామస్తులు అలంకరణ చేశారు. అదేవిధంగా గ్రామంలో ఉన్న మహిళలు ,గ్రామ పెద్దలు ,యువకులు పూజలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

## అక్రమంగా మట్టి తరలిస్తున్న టిప్పర్ పట్టివేత

**నవాబుపేట్ మేజర్ న్యూస్:** అనుమతులు లేకుండా అక్రమంగా మట్టిని తరలిస్తున్న టిప్పర్‌ను నవాబుపేట పోలీసులు పట్టుకున్నారు.ఎస్ఐ విక్రమ్ తెలిపిన వివరాల ప్రకారం..మండల పోలీసులు మంగళవారం రాత్రి శ్యామగడ్డతాండ శివారిలో పెట్రోలింగ్ నిర్వహిస్తున్న సమయంలో జడ్చర్ల మండలం,ఖానాపూర్ గ్రామానికి చెందిన వల్కే శివ అనే వ్యక్తి ఎలాంటి అనుమతులు లేకుండా టిప్పర్ లో మట్టిని నింపుకొని ఉదండాపూర్ డ్యామ్ లో మట్టిని కడిగి ఇసుక మార్చడానికి సిద్ధంగా ఉన్న టిప్పర్ ను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై విక్రమ్ తెలిపారు.

## బీజేపీ ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపుమేరకు తెలకపల్లి మండల కేంద్రంలోని బిజెపి ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు దేశ అభివృద్ధి చెందాలంటే పరిసరాలు పరిశుభ్రముగా ఉండాలని ప్రతి ఒక్కరు నెలకు ఒకసారి అయినా స్వచ్ఛభారత్ కార్యక్రమంలో పాల్గొనాలని మోదీ మన్ కి బాత్ లో చెప్పారని జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు రమణారెడ్డి ముల్లా బాబు సాగర్తెలకపల్లి బిజెపి అధ్యక్షుడు మంద చిన్నారెడ్డి తెలిపారు ఈ కార్యక్రమంలో కిషోర్ బాబు రాముడు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కురుమూర్తి జాతరకు అన్ని ఏర్పాట్లు చేయండి

### - జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



**మహబూబ్ నగర్,మేజర్ న్యూస్:** అక్టోబర్ 20 నుండి నవంబర్ 7 వరకు నిర్వహించనున్న శ్రీ కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలకు పెద్ద సంఖ్యలో వచ్చే భక్తులకు ఎటువంటి లోటు పాట్లు లేకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. మహబూబ్ నగర్ జిల్లా చిన్న చింతకుంట మండలం అమ్మాపూర్ సమీపంలో వెలసిన శ్రీ కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాల ఏర్పాట్ల విషయమై బుధవారం జిల్లా కలెక్టర్ దేవరకద్ర నియోజకవర్గం శాసన సభ్యులు జి.మధుసూదన్ రెడ్డి తో కలిసి సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయం సమావేశ మందిరం లో జిల్లా స్థాయి కోఆర్డినేషన్ కమిటీ సమావేశం నిర్వహించారు. ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం సైతం బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తుల కోసం వివిధ శాఖల అధికారులు కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకొని అందుకనుగుణంగా తగు ఏర్పాట్లు చేయాలని చెప్పారు. బ్రహ్మోత్సవాలు అక్టోబర్ 20 న ప్రారంభమవుతాయని,బ్రహ్మోత్సవాలలో భాగంగాఅక్టోబర్ 22 న స్వామివారి కల్యాణోత్సవం, అక్టోబర్ 26 న అమ్మాపురం గ్రామం నందు శ్రీ కురుమూర్తి స్వామి వారి స్వర్ణ ఆభరణాలకు పూజా కార్యక్రమం,స్వామి వారికి స్వర్ణాభరాణం లతో అలంకారోత్సవం, అక్టోబర్ 28 న ఉద్దాల ఉత్సవం ఉంటాయని కలెక్టర్ తెలిపారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ ,శ్రీ కురుమూర్తి స్వామి దేవాలయం చైర్మన్ గోవర్ధన్ , ఆలయ ఈ.ఓ.మదనా రెడ్డి, జిల్లా అధికారులు, చిన్నచింతకుంట మండలం అధికారులు, తదితరులు హాజరయ్యారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేసుకోవాలి

### - జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు ఇంటి నిర్మాణం పనులు త్వరగా పూర్తి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. బుధవారం జడ్చర్ల మండలం మల్లెబోయిన పల్లి, మాచారం గ్రామంలలో గల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల ప్రగతిని పరిశీలించారు. మల్లెబోయిన పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద 70 ఇండ్లు మంజూరు అయి వివిధ దశలలో నిర్మాణంలో ఉన్నట్లు అధికారులు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఇందిరమ్మ గృహ లబ్ధిదారుల తో మాట్లాడారు. లబ్ధిదారురాలు యాదమ్మ తో మాట్లాడుతూ ఎన్ని చదరపు అడుగులలో ఇంటి నిర్మాణం చేసుకున్నారు? కలెక్టర్ అడిగారు. 446 చదరపు అడుగులలో నిర్మాణం చేసుకుంటున్నట్లు లబ్ధిదారురాలు తెలిపారు.ఇల్లు కట్టడానికి దశలవారీగా డబ్బులు వచ్చాయా? అని కలెక్టర్ అడిగారు. రెండు సార్లు వచ్చినట్లు తెలిపారు. ఇల్లు మొత్తం పూర్తి కావడానికి ఎంత ఖర్చు అవుతుందని అని అడిగారు.12 లక్షలు అవుతుందని ఆమె కలెక్టర్ కు తెలిపారు.ఇందిరమ్మ ఇల్లు వచ్చిన లబ్ధిదారులు ప్రభుత్వం సూచించిన డిజైన్ ప్రకారం నిర్మించుకోవాలని తెలిపారు.ప్రభుత్వం ఇసుక ఉచితంగా సరఫరా చేస్తుందని తెలిపారు. తొందరగా ఇంటి నిర్మాణం పూర్తి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ చెప్పారు ఇంటి నిర్మాణం దశల ఆధారంగా ప్రభుత్వం బిల్లులు చెల్లిస్తుంది అని తెలిపారు యాదమ్మ ఇంటిని పరిశీలించి. అక్కడినుండి లబ్ధిదారులు అంజమ్మ ఇంటి దగ్గరికి వెళ్ళింది. ఇప్పటివరకు మాకు బేస్మెంట్ కంప్లీట్ అయింది డబ్బులు రాలేదు అని కలెక్టర్ కు తెలిపారు.పంచాయతీ కార్యదర్శి,గృహ నిర్మాణ శాఖ ఆధికారులు పరిశీలించాలని తెలిపారు. అనంతరం నుండి అలివేలమ్మ ఇంటి దగ్గరికి చేరుకుని స్లాబ్ వరకు పూర్తిగా అయినా ఇంటి నిర్మాణం ను కలెక్టర్ పరిశీలించారు. బిల్లులు వచ్చాయా? అని అడిగారు ఇప్పటివరకు రెండు బిల్లులు పడ్డాయి, మూడవ బిల్లు రాలేదు అని ఆమె కలెక్టర్ కు తెలిపారు ఇల్లు ఎవరు కడుతున్నారు ఏ మేస్త్రి కడుతున్నారు అని కలెక్టర్ అడిగారు. నా ఇల్లు నేనే కట్టుకుంటున్నా అని లబ్ధిదారురాలు చెప్పారు. అనంతరం మాచారం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామానికి మొత్తం ఎన్ని ఇండ్లు మంజూరు చేశారు? ఇప్పటివరకు ఎన్ని ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభం చేశారు? అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రారంభం కానీ ఇండ్లను త్వరగా ప్రారంభించేలా చూడాలని ఆదేశించారు. లబ్ధిదారుల అకౌంట్లో డబ్బులు జమ అయ్యాయా అని అడిగి తెలుసుకున్నారు.

# గాయత్రీ దేవిగా వాసవి మాత దర్శనం

### - ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రంలోని వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో సాయి బాలాజీ సిండికేట్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా బుధవారం వాసవి కన్యకా పరమేశ్వరి మాతను గాయత్రీ దేవిగా అలంకరించారు . ఆలయ అర్చకులు జోషి పాండురంగ శర్మ ఆధ్వర్యంలో ఉత్సవ విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు పూజా కార్యక్రమంలో అనేకమంది దంపతులు పాల్గొన్నారు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి ఆలయానికి చేరుకోవడంతో ఉత్సవ కమిటీ అధ్యక్షుడు శివకుమార్ ఆలయ అధ్యక్షుడు వాసా ఈశ్వరయ్య తో పాటు కమిటీ సభ్యులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడుతూ వాసవి మాత కరుణాకటాక్షాలతో ప్రజలంతా సుభిక్షంగా జీవించాలని ఆకాంక్షించారు మహా నీరాజనం అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు.

## అంబేద్కర్ కళాభవన ప్రాంగణ స్థలాన్ని పరిరక్షించండి

### - దేవరకద్ర ఎమ్మెల్యేకు పరిరక్షణ సమితి జేఏసీ వినతి



**పాలమూరు మేజర్ న్యూస్:** ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా దళితుల కోసం ఏర్పాటుచేసిన అంబేద్కర్ కళాభవన ప్రాంగణ స్థలాన్ని పరిరక్షించాలని అంబేద్కర్ కళాభవనం పరిరక్షణ సమితి జేఏసీ ఆధ్వర్యంలో బుధవారం కలెక్టరేట్లో దేవరకద్ర ఎమ్మెల్యే, డీసిసి అధ్యక్షులు జీ. మధుసూదన్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఎస్సీల అభివృద్ధికి కేటాయించిన స్థలంలో ఉర్దూగర్ నిర్మాణం చేపట్టడం వల్ల దళితులకు తీవ్ర అన్యాయం జరిగే ప్రమాదం ఉందని జేఏసీ ప్రతినిధులు ఆందోళన వ్యక్తం చేశారు. ఆడిటోరియం నిర్మాణం చేసుకుని, ఎదుగుతున్న సమయంలో ఉర్దూగర్ నిర్మాణం పేరుతో దళిత జాతిని అయోమయానికి గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దళితుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని అంబేద్కర్ కళాభవనం ప్రాంగణంలో ఏ ఇతర నిర్మాణాలు చేపట్టకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే విచారణ చేయిస్తానని హామీ ఇచ్చారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో అంబేద్కర్ కళాభవనం పరిరక్షణ సమితి జేఏసీ ఉమ్మడి జిల్లా చైర్మన్ సింగిరెడ్డి పరమేశ్వర్, వైస్ చైర్మన్ లక్ష్మీకాంత్, అధ్యక్షులు పాతూరు రమేష్, అధికార ప్రతినిధి యాంకీ రమేష్, యాదగిరి, గోపాల్,రంజిత్ దళిత నాయకులు పాల్గొన్నారు.

## బిజ్వార్ అంబాత్రయ క్షేత్రంలో 108 దివ్యహారతల ఘన ఉత్సవం - భక్తుల హర్షధ్వనిలో చంద్రఘంటా అమ్మవారి దర్శనం



**ఊట్కూర్ మేజర్ న్యూస్ :** ఊట్కూర్ మండల పరిధిలోని బిజ్వార్ గ్రామం అంబాత్రయ క్షేత్రంలో 108 రకాల దివ్యహారతలు నిర్వహించబడిన సందర్భంగా మానవజన్మ ముక్తి కలుగుతుందని క్షేత్ర వ్యవస్థాపకులు శ్రీశ్రీశ్రీ ఆదిత్య పరాశ్రీ స్వామి వెల్లడించారు. దేవి శరన్నవరాత్రి ఉత్సవాల మూడవ రోజు చంద్రఘంటా రూపంలో భక్తులకు దివ్యదర్శనం ఇచ్చారు. ఈ సందర్భంలో శతచండీ హోమం, లక్ష తులసి దళార్చన, 108 దేవి అష్టోత్తర శతనామ మంత్రకళాశాలలతో ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. అదనంగా చంద్రఘంటా అమ్మవారిని గ్రామంలోని ప్రధాన వీధుల గుండా భక్తి ఘనతల మధ్య ఊరేగించారు. ఈ వేడుకల్లో తెలంగాణ రాష్ట్రానికి తోడు ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర రాష్ట్రాల నుండి వేలాదిమంది భక్తులు పాల్గొని అమ్మవారి దర్శనంతో ఆనందభరితులయ్యారు. క్షేత్రం నిర్వాహకులు తెలిపారు, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలను సమకూర్చామని అన్నారు.

సూర్య
www.suryaa.com
గురువారం
25 సెప్టెంబర్ 2025

## అన్నపూర్ణ దేవి రూపంలో అమ్మవారి దర్శనం..



**కోస్గి మేజర్ న్యూస్:** అన్నపూర్ణ దేవి రూపంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు.దేవి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని పట్టణములో కొలువుదీరిన దుర్గామాత విశేష పూజలు అందుకుంటున్నారు.బుధవారం శ్రీ అయ్యప్ప స్వామి ఆలయ ప్రాంగణంలో కొలువైన అన్నపూర్ణ దేవి రూపంలో అమ్మవారి పూజ కార్యక్రమాలు పూజారి హంపయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.దుర్గా దేవి అమ్మవారు వివిధ రూపాలలో 9 రోజులపాటు దర్శనమిచ్చే అమ్మవారు మూడవ రోజు అన్నపూర్ణ దేవి రూపంలో పసుపురంగు చీర ధరించి, దద్దోజనం తో ప్రసాదం చేసి అమ్మవారు ఘనంగా పూజలు అందుకుంటుంది.అనంతరం మహిళలు బతుకమ్మ పాటలు పాడుతూ,సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.పట్టణ మహిళలు,పెద్దలు పెద్దఎత్తున పూజలతో పాల్గొన్నారు.అనంతరం మండపం నిర్వాహకులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు..

## యూరియా లేక రైతుల ఇబ్బందులు



**ఊట్కూర్ మేజర్ న్యూస్ :** ఊట్కూర్ మండలంలో రైతులు యూరియా సరఫరా లేక కష్టాల్లో ఉన్నారు. పొలాల్లో రాత్రి పహారా వదిలి, తెల్లవారుజామున రైతు ఆగ్రో సేవ కేంద్రాల వద్ద క్యూ లలో నిలబడి టోకెన్ల కోసం వేచి ఉన్నా, టోకెన్ వచ్చినప్పటికీ యూరియా అందడం లేదు. దీని ప్రభావం పంటలపై పడుతూ, మొలకలు బలహీనంగా పెరుగుతున్నాయన్నారు. కోరం శివరాజ్, బద్కల్ అశోక్, మోట్కూర్ వెంకట్ రెడ్డి, కుర్వ సిద్ధాప్ప, కుర్వ అశోక్, మోట్కూర్ సంతోష్ రెడ్డి, వీరేష్ గౌడ్ స్థానిక నేతలు రైతుల సమస్యను ప్రభుత్వం సీరియస్‌గా పరిగణించి, యూరియా సరఫరాను తక్షణమే సక్రమం చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

## వాసవి మాత ఆలయంలో 3 వ రోజు దసర శరన్నవరాత్రి ఉత్సవాలు



**మక్తల్ మేజర్ న్యూస్** పట్టణ కేంద్రంలో వెలిసిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో 20వ దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో 3 వ రోజు అమ్మవారు శ్రీ లలితదేవి అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు.ఉదయం గణపతి పూజ, పుణ్యవచనం,కళశ పూజ, అభిషేకం,అర్చన, సాయంత్రం బతుకమ్మ,సామూహిక కుంకుమార్చన,అనంతరం శేషవాహనంలో అమ్మవారిని ఆలయం చుట్టూ ఊరేగించారు, అనంతరం పల్లకి సేవ రథోత్సవం నిర్వహించి సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా వాసవి మాత జీవిత చరిత్ర,మహిళలు అష్ట లక్ష్మి నృత్య ప్రదర్శన ,చిన్నారులు వెంకటరమణ వేష దారణలో నృత్యం , అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొత్త శ్రీనివాస్ గుప్తా, అధ్యక్షులు కట్టా సురేష్, మహిళా సంఘం గౌరవ అధ్యక్షురాలు కొత్త మీరాబాయి,మహిళా సంఘం అధ్యక్షులు మనసాని సరళ, మహిళలు, పురుషులు, యువకులు,చిన్నారులు, తదితరులు పాల్గొన్నారు.

## నారాయణపేటలో అట్టహాసంగా బతుకమ్మ సంబరాలు

### - ముఖ్య అతిథులుగా హాజరైన కలెక్టర్, ఎమ్మెల్యే.



నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ : బతుకమ్మ కేవలం పండుగ మాత్రమే కాదు తెలంగాణ అస్తిత్వానికి సంస్కృతికి ప్రతీక గా నిలిచిందని, స్త్రీల ఐక్యతను సామాజిక కలయికను ప్రోత్సహిస్తుందని కలెక్టర్ సిక్తా పట్నాయక్, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్నికా రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలో నగర పురపాలిక శాఖ ఆధ్వర్యంలో బారం బావి వద్ద బుధవారం రాత్రి ఏర్పాటు చేసిన బతుకమ్మ సంబరాల వేడుకకు కలెక్టర్, ఎమ్మెల్యే ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తోన్న బతుకమ్మ వేడుకలు ఈ నెల 21 నుంచి 30 వరకు రోజు ఒక్కో ప్రభుత్వ శాఖ ఆధ్వర్యంలో జరుగుతాయని, బుధవారం పురపాలిక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చక్కగా చేశారని ఈ సందర్భంగా కలెక్టర్ అభినందించారు. వేడుకలకు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్నికా రెడ్డి ఎంతో ఉత్సాహంతో వచ్చారని, మహిళలంతా కలిసి వేడుకలను ఘనంగా నిర్వహించుకోవాలని కలెక్టర్ కోరారు. ఈ నెల 30న సద్దుల బతుకమ్మ వేడుకలను ఇదే బారం బావి ఆవరణలో అంగరంగ వైభవంగా నిర్వహించుకుందామని చెప్పారు. అందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్నికా రెడ్డి మాట్లాడుతూ.. పూలతో అలంకరించి గౌరీ దేవికి కృతజ్ఞతలు తెలుపుతూ ప్రకృతి సౌందర్యాన్ని ఆస్వాదిస్తూ జరుపుకునే స్త్రీల పండుగే బతుకమ్మ పండుగ అన్నారు. పూలను పూజించే మన సంస్కృతి గొప్పదన్నారు. అనంతరం అక్కడ రకరకాల పూలతో ఎనిమిది అడుగుల ఎత్తులో పేర్చిన బతుకమ్మ కు గౌరీ దేవికి, బారం బావిలో గంగాదేవి కి కలెక్టర్, ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేసి బతుకమ్మ సంబరాలను ప్రారంభించారు. చిన్నారులు, యువతులు, మహిళలతో కలిసి కలెక్టర్, ఎమ్మెల్యే బతుకమ్మ ఆటలాడి అందరినీ ఉత్సాహ పరిచారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ శివారెడ్డి, డిఆర్డిఓ మొగులప్ప, పురపాలక కమిషనర్ గోల్కొండ నర్సయ్య, డి.పి.ఆర్.ఓ.రషీద్,ఆర్టీవో మెంబర్ పోషల్ రాజేష్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్లు బండి వేణుగోపాల్, సుధాకర్, సరాఫ్ నాగరాజ్, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు అరుంధతి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ప్రసన్న కుమారి, నగర మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు శారదా, కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడు సలీం, పురపాలక ఇంజినీర్ మహేష్, మేనేజర్ అజీమ్, మెప్మా అధికారి, శివకుమార్ ఆర్పీ లు, మహిళా సంఘాల సభ్యులు, యువతులు, చిన్నారులు పాల్గొన్నారు.

**మహిళలకు గాజులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే :** బారం బావి వద్ద బుధవారం రాత్రి జరిగిన బతుకమ్మ సంబరాలకు ముఖ్య అతిథిగా హాజరైన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్నికా రెడ్డి మహిళా సంఘాల సభ్యులు ఏర్పాటు చేసిన వివిధ స్టాల్లను పరిశీలించారు. ఒక స్టాల్ లో విక్రయానికి ఉంచిన మట్టి గాజులను చూసిన ఎమ్మెల్యే చిట్టెం పర్నికా రెడ్డి అన్ని రకాల గాజులను అక్కడున్న మహిళలకు పంపిణీ చేశారు. గాజులు కొన్నందుకు గాను స్టాల్ నిర్వాకురాలికి ఐదు వేల రూపాయలను ఎమ్మెల్యే ఇచ్చారు. ఎమ్మెల్యే చేతుల మీదుగా గాజులు తీసుకున్న మహిళల మోములలో ఎంతో ఆనందం కానావచ్చింది.

## ఆలమ్మ గుడిలో గీతా ప్రవచనంలో పాల్గొన్న జిల్లా జడ్జి దంపతులు



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** అలమ్మ గుడిలో గీత ప్రవచనం మూడవరోజు కార్యక్రమాన్ని జిల్లా జడ్జి ప్రారంభించరు స్థానిక మహాకాళి మందిరం లో దేవీనవరత్రోత్సవాలను పురస్కరించుకొని విశ్వబ్రాహ్మణ సంఘం, గణేష్ ఉత్సవ కమిటీ మహంకాళి మందిరం వంశీ యూత్ అసోసియేషన్ గోపల్ పేట్ సంయుక్త ఆధ్వర్యంలో నడుస్తున్న గీతా ప్రవచనం మూడవరోజు కార్యక్రమానికి ముఖ్యఅతిథూలు గా శ్వింధ్య నాయక్ దంపతులు పాల్గొన్నారు ఈ సందర్భంగా గుడి కమిటీ సభ్యులు ఆ దంపతులకు ప్రత్యేక పూజలు చేయించి అమ్మవారి సారెను బహుకరించారు వారి కుటుంబ సభ్యులు దామరగిద్ద రవీంద్రనాథ్ గారి చేత చేసిన గీత ప్రవచనాన్ని చాలా శ్రద్ధగా ఆలకించి వారిని అభినందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది రఘువీర్ యాదవ్, గుడి కమిటీ అధ్యక్షులు మోహన్ కుమార్, వంశీ యూత్ అధ్యక్షులు చెన్నకేశవు లు ,గణేశోత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## పల్లె గడ్డ వాసులకు దేవాదాయ శాఖ ఇచ్చిన నోటీసులు వెనక్కి తీసుకోవాలి.



**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ మండలం పల్లె గడ్డ గ్రామస్తులకు దేవాదాయ శాఖ ఇచ్చిన నోటీసులు రద్దు చేయాలనీ వారికి వ్యవసాయ భూములు ఇండ్ల పై హక్కులు కల్పించాలని కోరుతూ సిపిఐ (ఎం ఎల్) మాస్ లైన్ పార్టీ నాయకులు మరికల్ మండల తహసీల్దార్ రామకోటికి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా మాస్ లైన్ పార్టీ జిల్లా కార్యదర్శి బి. రాము మాట్లాడుతూ పల్లెగడ్డ వాసులు 270, 271 సర్వే నంబర్ లలో ఇండ్లు కట్టుకొని తరతరాలుగా అక్కడే నివాసం ఉంటూ వ్యవసాయం చేస్తున్నారు.280 కుటుంబాలు1650 జనాభ కల్గిన గ్రామస్తులకు అన్నిరకాలుగా హక్కులు ఉన్నాయి.గ్రామ మ్యూటేషను రిజిస్టర్ లొ పేర్లు ఉన్నాయి ఇండ్ల ట్యాక్సులు కడుతున్నారు కరెంట్ మీటర్ లు బిల్లులు కడుతున్నారు.సీసీ రోడ్ల నిర్మాణం మిషన్ భగీరథ నీళ్లు, మురికి కాలువలు ఇలా అన్నీ కూడా ప్రభుత్వం మంజూరు చేసింది నిర్మాణం జరిగి ఉన్నాయి. గతంలో ఇందిరమ్మ ఇండ్లు వచ్చాయి.ఈ సంవత్సరం 65 ఇందిరమ్మ ఇండ్ల మంజూరితో పైలెట్ ప్రాజెక్ట్ గ్రామంగా పనులు నడుస్తున్నాయి.ఇలా ప్రభుత్వ నిబంధనలప్రకారం అన్నీ ఉన్నాయి.అయినా దేవాదాయ శాఖ వారు గ్రామస్తులకు 2018 నుండి దాఫదఫాలుగా నోటీసులు ఇస్తూ వారిని ఇండ్లు ఖాళీ చేయాలనీ వ్యవసాయ భూములు వదిలేయాలని భయబ్రాంతులకు గురి చేస్తున్నారు.వారిమీద అక్రమంగా కేసులు బానాయించి హైదరాబాద్ వరకు పోలీస్ స్టేషన్ లు, కోర్టుల చుట్టు తిప్పుతున్నారు.ఈ పరిస్థితులలో తరతరాలు గా జీవిస్తున్న గ్రామాన్ని వదిలి వారు ఎక్కడికి వెళ్ళలేరు. ఈ కార్యక్రమంలో మాస్ లైన్ పార్టీ మక్తల్ డివిజన్ కార్యదర్శి సలీం, నారాయణ పేట్ డివిజన్ కార్యదర్శి కె.కాశీనాథ్, గ్రామస్తులు హన్మంతు, చన్నయ్య, రాములు, కుర్మయ్య, అఖిల భారత రైతు సంఘం జిల్లా కార్యదర్శి యాదగిరి, టీయూసిఐ జిల్లా కార్యదర్శి బోయిన్ పల్లి రాము, జిల్లా సహాయ కార్యదర్శి రామాంజనేయులు ఏఐపికెఎంఎస్ నాయకులు హాజీమలాంగ్, వెంకట్రాములు తదితరులు పాల్గొన్నారు.

## పెడపార్ల గ్రామంలో కుక్కల బెడద తీవ్రంగా



**ఊట్కూర్ మేజర్ న్యూస్ :** ఊట్కూర్ మండల పరిధిలోని పెద్దపార్ల గ్రామంలో కుక్కల బెడద రోజురోజుకూ పెరుగుతూ గ్రామ ప్రజల్లో తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. గ్రామంలో వైరస్ సోకిన కుక్కలు మతిస్థిమితం కోల్పోయి గుంపులుగా తిరుగుతూ ఎద్దులు, పశువులపై దాడులు చేయడంతో పాటు మనుషులను కరుస్తున్నాయి. ఇప్పటికే గ్రామంలో రెండు జతల ఎద్దులు తీవ్రంగా గాయపడగా, ఆరుగురికి పైగా గ్రామస్తులు కుక్కల దాడికి గురై చికిత్స పొందుతున్నారు. దీంతో ప్రజలు రాత్రివేళల బయటకు రావడానికి భయపడుతున్న పరిస్థితి నెలకొంది.గ్రామ కమిటీ సభ్యులు మాట్లాడుతూ “కుక్కల బెడద రోజు రోజుకి అధికమవుతోంది. పశువులపై దాడులతో రైతులు నష్టపోతున్నారు. మనుషులపై కరవడం వల్ల పిల్లలు, పెద్దలు భయాందోళనలో ఉన్నారు. వెంటనే పంచాయతీ, వెటర్నరీ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలి. టీకాలు వేయాలి, అవసరమైతే పట్టణాలకు తరలించాలి,” అని విజ్ఞప్తి చేశారు.ఇప్పటికే పెద్దపార్ల గ్రామ కమిటీ తరఫున పంచాయతీ సెక్రటరీకి ఫిర్యాదు అందజేసి సమస్యను అత్యవసరంగా పరిష్కరించాలని కోరారు. ప్రజలను, పశువులను రక్షించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పి.వై.యల్ గ్రామ నాయకులు హన్మంతు, శివ, కోళ్ల రాకేష్, సురేష్, అమ్రేష్ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ కార్యాలయంలో బతుకమ్మ వేడుకలు





**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో నాల్గువ రోజు బుధవారం వివిధ శాఖల కు చెందిన మహిళలు బతుకమ్మ వేడుకల్లో పాల్గొని బతుకమ్మ ఆడారు.జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, దేవరకద్ర శాసన సభ్యులు జి.మధుసూదన్ రెడ్డి లు పూజ చేసి బతుకమ్మ ప్రారంభించారు. ఉద్యాన శాఖ,చేనేత జౌళి శాఖ,జిల్లా పరిషత్ తదితర శాఖల ఉద్యోగులు పాల్గొని బతుకమ్మ ఆడారు.

## నేడు జలజం జూనియర్ కళాశాలలో కవి సమ్మేళనం

**పాలమూరు మేజర్ న్యూస్:** తెలంగాణ సాహితీ, తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం ఆధ్వర్యంలో నేడు జిల్లా కేంద్రంలోని జలజం జూనియర్ కళాశాలలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంపై సదస్సు, కవిసమ్మేళనం,నం, ఛాయాచిత్రాల ప్రదర్శన నిర్వహించనున్నట్లు ఆ సంస్థల అధ్యక్షులు ఎం. డీ.ఖాజా మైనుద్దీన్,జిల్లా కన్వీనర్ వి. కురుమూర్తి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి ప్రధాన వక్తలుగా విజ్ఞాన దర్శిని, టిపిఎస్కే వ్యవస్థాపకులు టి. రమేష్, ఎస్ డబ్ల్యూ ఎఫ్, రాష్ట్ర అధ్యక్షులు వీరాంజనేయులు హాజరుకానున్నారని తెలిపారు. సాయంత్రం 4 గంటలకు జరిగే కార్యక్రమంలో కవులు కళాకారులు, సాహితీవేత్తలు, అభ్యుదయవాదులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి




**నవాబుపేట్ మేజర్ న్యూస్:** సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఏఎస్ఐ జనార్ధన్ పేర్కొన్నారు.బుధవారం మండల కేంద్రంలో సైబర్ నేరాలు నివారణపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. ఆధార్ కార్డ్,పాన్ కార్డ్ నెంబర్లను పాస్వర్డ్ లను మొబైల్ కు వచ్చే ఓటిపిలను అపరిచిత వ్యక్తులకు చెప్పవద్దని,ముఖ్యంగా యువత మొబైల్ కు వచ్చే అనవసర లింకులను క్లిక్ చేయవద్దని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో పోలీస్ కానిస్టేబుల్స్ భాస్కర్,అశోక్ గౌడ్,సరిత,శిరీష పెద్ద ఎత్తున యువకులు తదితరులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఇద్దరికి జైలు శిక్ష. ఎస్సై మాధవరెడ్డి.



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఇద్దరికీ జైలు శిక్ష వేధించడం జరిగిందని ఎస్సై మాధవరెడ్డి తెలిపారు. బుధవారం ఎస్ఐ తెలిపిన వివరాలు నాగర్ కర్నూల్ జిల్లా తాడూరు మండలం మేడి పూర్ గ్రామానికి చెందిన కొత్తపల్లి దాసు, వంగూరు మండలం పోల్కంపల్లి గ్రామానికి చెందిన నిరంజన్ డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడగా కల్వకుర్తి న్యాయమూర్తి కావ్య ముందు హాజరు పరిచినట్లు ఎస్సై తెలిపారు, న్యాయమూర్తి కొత్తపల్లి దాస్ కు ఒకరోజు జైలు శిక్ష వంద రూపాయల జరిమానా, నిరంజన్ కు ఒకరోజు జైలు శిక్ష 600 జరిమానా విధించినట్లు ఎస్సై వెల్లడించారు, మద్యం తాగి వాహనాలు నడపరాదని ఎస్సై మాధవరెడ్డి సూచించారు.

## జీఎస్టీ సంస్కరణలు సామాన్యులకు వరం



**మక్తల్ మేజర్ న్యూస్ :** బతుకమ్మ, దసరా పండుగకు ముందే ప్రధానమంత్రి నరేంద్రమోదీ పేద కుటుంబాలు కూడా సంతోషంగా ఉండేలా జీఎస్టీ సంస్కరణలను అమలులోకి తెచ్చాడని, జీఎస్టీ సంస్కరణలు పేదలకు వరమైతే..వ్యాపారులకు మరింత ప్రోత్సాహాన్ని అందిస్తుందని బిజెపి కాచువార్ మాజీ ఎంపీటీసీ గవినోల్ల బలరాంరెడ్డి అన్నారు.బుదువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... పేద కుటుంబాలకు రోజువారి ఖర్చులు తగ్గించే విధంగా నిత్యవసర వస్తువులపై 5 శాతం నుంచి జీరో శాతం పన్నుల వరకు తగ్గించడం ద్వారా పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నిండుతాయన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అభివృద్ధి పూర్తిగా ఆగిపోయిందని, పెట్టుబడులు రావడం లేదని, పరిశ్రమలు కుదేలవుతున్నాయని బలరాంరెడ్డి ఆవేదనను వ్యక్తం చేశారు.

## కాంగ్రెస్ పాలనలో యూరియా దొరక్క గోస పడుతున్న రైతన్నలు

- రైతు బంధు, భీమా , రుణ మాఫీ, ఎగ్గొట్టిన సర్కార్
- 420 హామీలు 6 గ్యారంటీలతో ఆగమాగం
- మళ్ళీ కేసీఆర్ పాలన కోరుతున్న రైతులు,ప్రజలు
- మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి





**కృష్ణ మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ పాలనలో యూరియా కొరతతో రేయింబవళ్లు బారులు తీరి యూరియా దొరికాక రైతన్నలు గోస పడుతున్నారని మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆదమరిచి కాలయాపన చేస్తుందని సర్కారు కు వ్యతిరేకంగా బుధవారం మండలంలోని టై రోడ్డు చౌరస్తాలో మాజీ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో రైతులు, బీఆర్ఎస్ నాయకులు శాంతియుతంగా నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ 24 గంటల విద్యుత్, రైతుబంధు, భీమా, రుణ మాఫీ, యూరియా అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ఇప్పటివరకు పూర్తిగా రెండు లక్షల రుణమాఫీ చేయకుండా ,రైతు భరోసా అంతంతే అందించి,యాసంగి సీజన్ బోనస్ నగదు రైతుల ఖాతాలో జమ చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ధ్వజమెత్తారు. ముఖ్యంగా రైతు చనిపోతే కుటుంబానికి వచ్చే ఐదు లక్షల బీమా కూడా ఇవ్వడం లేదని మండిపడ్డారు. గోదాంల ఎదుట రైతులు యూరియా కోసం పడిగాపులు కాస్తున్నా ప్రభుత్వం కనికరించడం లేదని, సకాలంలో యూరియా వేయకపోతే పంట దిగుబడి తగ్గి, రైతులకు తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని ఆగ్రహం వ్యక్తంచేశారు. గత రెండేళ్లుగా రైతులు పండించిన పంటలకు సరైన మద్దతు ధర లేక ,బోనస్ అంటూ బోగస్ చేయడంతో రైతన్నలు అవస్థలు పడ్డారని వాపోయారు. రైతు పక్షపాతి కేసీఆర్ అని రైతులకు సకాలంలో రైతు బంధు, రైతు భీమ, ఎరువులు, విత్తనాలు అనేక సంక్షేమ పథకాలు,మద్దతు ధర కల్పించి రైతును రాజును చేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. 420 హామీలకు ఆకర్షితులై ఈ కాంగ్రెస్ పాలనలో కరెంట్ కోతలు, యూరియా కష్టాలతో పాత రోజులు గుర్తుకొస్తున్నాయని విమర్శించారు. కర్ణాటక ప్రభుత్వం ఆల్మట్టి డ్యాం పై ఎత్తు పెంచేందుకు చూస్తుంటే తెలంగాణలో కాంగ్రెస్ నాయకులు చౌద్యం చూస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం జోక్యం చేసుకొని ఆల్మట్టిపై చర్యలు తీసుకోకపోతే రాబోయే రోజుల్లో తెలంగాణలో ప్రవహించే కృష్ణా నదిలో నీరు లేక రైతులకు సాగునీటి కష్టాలు తప్పవని మాజీ ఎమ్మెల్యే హెచ్చరించారు. అనంతరం నారాయణ పేట మాజీ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ఈ కాంగ్రెస్ ప్రజాపాలనలో రాష్ట్రవ్యాప్తంగా ఆయా గ్రామాలలో పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా తయారై, పంచాయతీ కార్యదర్శులు అప్పుల పాలవుతున్నారన్నారు. ముఖ్యంగా పంచాయతీ ట్రాక్టర్ కు డీజిల్ పోసుకోవడానికి కూడా పైసలు లేని దీనమైన స్థితిలో పాలనా కొనసాగుతుందని విమర్శించారు. రాష్ట్రంలో మళ్లీ కేసిఆర్ పాలన కావాలని ప్రజలు, రైతులు కోరుతున్నారని అన్నారు. ఇచ్చిన హామీలో ఏ ఒక్కటి అమలు చేయక ప్రజల ముందుకు వెళ్లలేక స్థానిక ఎన్నికల్లంటే రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి భయం ఏర్పడిందని అందుకే వాయిదా వేస్తూ వస్తున్నారన్నారు. త్వరలో జరగబోయే స్థానిక ఎన్నికలు బీఆర్ఎస్ పార్టీ సత్తా చాటుతుందని, ప్రజల హక్కుల కోసం రైతులు,ప్రజల భవిష్యత్తు కోసం ఎప్పటికీ వెనకడుగు వేయకుండా నిరంతరం టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల పక్షాన పోరాటం కొనసాగిస్తామని ఇచ్చిన హామీలు అమలు చేసే వరకు పోరాడుతామన్ని అవసరమైతే ధర్నా ,రాస్తారోకోలు పెద్ద ఎత్తున చేస్తామని మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి, రాజేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు శివరాజ్ పాటిల్,రాజుల ఆశి రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ వెంకట్ రెడ్డి, జిల్లా సర్పంచుల సంఘం మాజీ ఉపాధ్యక్షులు వై. శివప్ప, మాజీ సర్పంచులు రామకృష్ణాధని, మల్లారెడ్డి,జయలక్ష్మి తిప్పయ్య, నరసింహారెడ్డి, అశోక్ గౌడ్, దేవప్ప, భీమ్, శంకర్ నాయక్, అశోక్,నేతాజీ,ఉమ్మడి మండలాల బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు ,అభిమానులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## భారతదేశ నిర్మాణంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ పాత్ర గొప్పది



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** బుధవారం పాలమూరు విశ్వవిద్యాలయంలో జాతీయ సేవా పథకం దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాలమూ రు విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ జిఎన్ శ్రీనివాస్ హాజరై ,స్వాగతం ఉపన్యాసం చేశారు. ప్రొఫెసర్ జిఎన్ శ్రీనివాస్ మాట్లాడుతూ ,ఎన్ఎస్ఎస్ మోటో నా కోసం కాదు మీ కోసం, ఎన్ఎస్-ఎస్ 1969 సెప్టెంబర్ 24 రోజు స్థాపించబడిందని గుర్తుచేశారు.ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ గ్రామాలను దత్తత తీసుకొని గ్రామాలలో బాల్యవివాహాల నిర్మూలన, అక్షరాస్యత పెంచుట, పారిశుద్ధ్యము, ప్లాంటేషన్, హెల్త్ అవేర్నెస్ క్యాంపులు, రక్తదాన శిబిరాలు, ఓటు హక్కు, మహిళా సంఘాల చైతన్య పరచడం, యువతను మంచి మార్గంలో నడిపించే విధంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ నేషనల్ ఇంటిగ్రేటెడ్ క్యాంప్స్, నేషనల్ అడ్వెంచర్ క్యాంప్స్, 7 రోజుల స్పెషల్ క్యాంప్స్ ఉపయోగించుకోవాలన్నారు. రిజిస్ట్రార్ పాలమూరు విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ పి రమేష్ బాబు మాట్లాడుతూ ,ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ ప్లాంటేషన్ చేయాలన్నారు.తెలంగాణ రాష్ట్రంలో, పాలమూరు విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ సేవలు చాలా బాగున్నాయి అన్నారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ యంగ్ బ్లడ్ తో, మిగతా విద్యార్థుల కంటే ఎన్ఎస్ఎస్ విద్యార్థులు చాలా చురుకుగా అన్ని కార్యక్రమాలలో పాల్గొంచుకోవడం సంతోషం అన్నారు. ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ,పరీక్షల నియంత్రణ అధికారి కే ప్రవీణ మాట్లాడుతూ ,ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ స్పెషల్ క్యాంపులు రెగ్యులర్ యాక్టివిటీస్ మరియు ఫ్రీ ఆర్ డి, ఆర్ డి, అడ్వెంచర్ క్యాంప్స్, నేషనల్ ఇంటిగ్రిటీ క్యాంప్స్ పాల్గొనే అవకాశం ఎన్ఎస్-ఎస్ వాలంటరీస్ కే ఉంటుందని తెలిపారు. డైరెక్టర్ అకాడమిక్ ఆడిట్ సెల్,ప్రిన్సిపల్ ఇంజనీరింగ్ కాలేజ్ డాక్టర్ ఎన్ చంద్ర కిరణ్ ,ప్రిన్సిపల్ ఫార్మసీ కాలేజ్ డాక్టర్ సిహెచ్ రవికాంత్ ,చీఫ్ వార్డెన్ వైస్ ప్రిన్సిపల్ యూనివర్సిటీ పీజీ కాలేజ్ డాక్టర్ ఎం కృష్ణయ్య ,ఫార్మసీ కాలేజ్ హెచ్ ఓ డి డాక్టర్ ప్రభాకర్ రెడ్డి ,ప్రోగ్రాం అధికారులు డాక్టర్ రవి కుమార్, డాక్టర్ ఎం గాలెన్న, డాక్టర్ ఎస్ ఎన్ అర్జున్ కుమార్, డాక్టర్ బి రాఘవేందర్, డాక్టర్ శివకుమార్ సింగ్, డాక్టర్ ఈశ్వర్ కుమార్, డాక్టర్ చిన్న దేవి పాల్గొన్నారు.డాక్టర్ రవీందర్ గౌడ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డిపార్ట్మెంట్ ఆఫ్ తెలుగు మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ పాల్గొన్నారు.

### ఆర్మ్ రెజ్లింగ్ పోటీలో కాంస్య పథకం సాధించిన మహిళా కానిస్టేబుల్ రాధిక - అభినందించిన ఎస్పీడీ జానకి



**పాలమూరు మేజర్ న్యూస్:** 74వ ఆల్ ఇండియా పోలీస్ రెజ్లింగ్ క్లస్టర్ (ఆర్మ్ రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్) %-% 2025-26 పోటీల్లో జిల్లా కు చెందిన మహిళ పోలీస్ కానిస్టేబుల్ రాధిక కాంస్య పతకం సాధించింది. ఈనెల 20వ తేదీ నుండి 24 వరకు హర్యానా రాష్ట్రంలో జరిగిన జాతీయస్థాయి క్రీడల్లో కాంక్ష పథకం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఎస్పీ.డీ.జానకి బుధవారం రాధికను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలోని అడ్డాకల్ పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న రాధిక 80 పైగా కేటగిరీలలో అద్భుత ప్రతిభ కనబరిచిందన్నారు. తెలంగాణ పోలీస్ మహిళా ఆర్మ్ రెజ్లింగ్ తరుపున ఎస్ ఎస్ బి ప్లేయర్ సంగీత పై పోరాటం చేసి కాంస్య పతకం సాధించడం గర్వకారణమని తెలిపారు.ఆమె కృషి, పట్టుదల, క్రీడాస్ఫూర్తి పోలీస్ సిబ్బందికి ప్రేరణగా నిలుస్తుందని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని జాతీయ, అంతర్జాతీయ స్థాయి విజయాలు సాధించాలని ఎస్పీ ఆకాంక్షించారు.

## పరిసరాల పరిశుభ్రతలో మేముసైతం

### - పియు లో ఎన్ ఎస్ ఎస్ విద్యార్థులు శ్రమదానం



**మహబూబ్ నగర్ పియు మేజర్ న్యూస్ :** గతవారం రోజులనుండి పాలమూరు విశ్వ విద్యాలయంలో ఎన్ ఎస్ ఎస్ 4 వ యూనిట్ బృందం ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగిస్తూ,యూనివర్సిటీ లోని రోడ్ కు ఇరువైపులా ఉన్న వ్యర్థాలను,చెత్తను శుభ్రపరుస్తూ,పచ్చదనం పరిశుభ్రం నినాదంతో అధ్యాపకుల పర్యవేక్షణలో శ్రమదానం నిర్వహిస్తున్నారు.విశ్వవిద్యాలయంలో ఫార్మసీ కాలేజ్ దగ్గర ఉన్ పరిసరాలు శుభ్రం చేస్తూ చుట్టుపక్కల ఉన్నటువంటి ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ వార్డెన్ పాలమూరు విశ్వవిద్యాలయం ,వైస్ ప్రిన్సిపల్ యూనివర్సిటీ పీజీ కాలేజ్ మరియు ఎన్ ఎస్ ఎస్ యూనిట్ 4 ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ఎం. గాలేన్న, డాక్టర్ బి పర్వతాలు అసిస్టెంట్ ప్రొఫెసర్ డిపార్ట్మెంట్ ఆఫ్ సోషల్ వర్క్, ప్లేస్మెంట్ ఆఫీసర్ పాలమూరు విశ్వవిద్యాలయం డాక్టర్ ఎస్ ఎన్ అర్జున్ కుమార్, డాక్టర్ రవీందర్ గౌడ్, అసిస్టెంట్ ప్రొఫెసర్ తెలుగు శాఖ పాలమూరు యూనివర్సిటీ మరియు ఎన్ఎస్ఎస్ 4 తెలుగు -ఎం ఎస్ డబ్ల్యూ 40 మంది వాలంటీర్స్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పట్టణ టూ వీలర్స్ కార్యవర్గ సభ్యులను సన్మానించిన బీసీ సమాజ్



**మహబూబ్‌నగర్ మేజర్ న్యూస్ :** పాలమూరు పట్టణ టూవీలర్స్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడు మురళి సాగర్, ఉపాధ్యక్షుడు కృష్ణ, రెండవ పట్టణ టూవీలర్స్ అసోసియేషన్ కోశాధికారి జగన్ ను బుధవారం బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి మరియు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు మోడల శ్రీనివాస్ సాగర్ ఎంవీఎస్ డిగ్రీ కాలేజ్ కళాశాల మైదానంలో వాకింగ్ మిత్ర బృందంతో కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగాశ్రీనివాస్ మాట్లాడుతూ ,మీ తోటి సభ్యుల పట్ల చేదోడు వాదోడుగా ఉంటూ వారి సమస్యలను పరిష్కరించే దిశగా అందరు ఐక్యమత్యంతో ముందుకెళ్లాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో వాకింగ్ గ్రూప్ సభ్యులు సుధాకర్ గౌడ్, రఘు, బాలరాజు, విశ్వనాథ్, ఓం ప్రకాష్, వెంకటయ్య,చిన్నరఘు, చిన్నారెడ్డి,గోపాల్, శేఖర్,బీరయ్య,నాగరాజు శెట్టి,భాస్కర్,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీలకు క్రీడాకారుల ఎంపిక



**మహబూబ్ నగర్ క్రీడలు మేజర్ న్యూస్ :** ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా అండర్ 14 అండర్ 17 అండర్ 19 బాక్సింగ్ డి వై ఎస్ ఓ ఇండోర్ స్టేడియం గ్రౌండ్స్ లో బుధవారం నిర్వహించారు.ఎంపికలో 40 మంది క్రీడాకారులు పాల్గొన్నారని బాక్సింగ్ కోచ్ నరసింహ తెలిపారు. రాష్ట్రస్థాయికి మూడు విభాగాల్లో 13 మంది క్రీడాకారులను ఎంపికచేశామని కోచ్ తెలిపారు. సెలక్షన్ ట్రయల్స్ కి అతిథిగా ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ డాక్టర్ ఆర్ శారద బాయ్ మరియు డివైస్ ఓ శ్రీనివాస్ ,బాక్సింగ్ కోచ్ నరసింహ ,వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కమిషనర్ పై దుర్భాష లాడిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలి

### బిజెపి జిల్లా అధ్యక్షులు పి శ్రీనివాసరెడ్డి

**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** పాలమూరు కార్పొరేట్ కమిషనర్ పైన అసభ్యకర ప్రవర్తన చేసి, దుర్భాష లాడిన బి ఆర్ ఎస్ మాజీ కౌన్సిలర్ పై చట్టరీత్యా చర్యలు తీసుకుని కఠినంగా శిక్షించాలని బిజెపి జిల్లా అధ్యక్షులు పి శ్రీనివాస్ రెడ్డి బుధవారం డిమాండ్ చేశారు. రాజ్యాంగబద్ధంగా విధులు నిర్వహిస్తున్న కమిషనర్ పట్ల అసభ్యకరంగా ప్రవర్తించడం సభ్య సమాజం తలదించుకునే విధంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవేళ కమిషనర్ వద్ద సమస్య పరిష్కారం కాని పక్షంలో వారి పై అధికారులకు ఫిర్యాదు చేసి చట్టపరంగా న్యాయబద్ధంగా సమస్యను పరిష్కరించే విధంగా నాయకులు ప్రవర్తించాలని వారు అన్నారు. మున్సిపల్ కౌన్సిల్ ఎన్నో పర్యాయాలు బాధ్యతలు నిర్వర్తించిన వ్యక్తి ఈ విధంగా ప్రవర్తిస్తే రానున్న తరాలకు మనం ఎలాంటి సంకేతాన్ని ఇస్తున్నాము అర్థం చేసుకోవాలని విమర్శించారు.

## ప్రతి ఒక్కరు దైవ భక్తినీ అలవర్చుకోవాలి...

## బిఆర్ఎస్ పార్టీ నాయకుడు రమేష్ నాయక్...

**- సేవాలాల్ జగదాంబ స్వాములకు పదివేల ఆర్థిక సహాయం అందజేత...**



**బాలానగర్, మేజర్ న్యూస్ :** ప్రతి ఒక్కరు దైవ భక్తిని అలవర్చుకోవాలని భక్తిశ్రద్ధలతోనే ప్రశాంత వాతావరణ ఏర్పడుతుందని బిఆర్ఎస్ పార్టీ నాయకుడు రమేష్ నాయక్ పేర్కొన్నారు బాలానగర్ మండల పరిధిలోని పలుగు మీదితండాలో సంతు శ్రీ సేవాలాల్ జగజంబీ మాల వేసుకున్న స్వాముల ఇరుముడి కార్యక్రమం బుధవారం భక్తిశ్రద్ధలతో కొనసాగింది. ఈ కార్యక్రమానికి హాజరైన బీఆర్ఎస్ పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు రమేష్ నాయక్ పదివేల ఆర్థిక సహాయాన్ని అందజేసినట్లు తెలిపారు. అత్యంత భక్తిశ్రద్ధలతో నియమ నిష్ఠలతో మాల వేసిన స్వాములు ఇరుముడి కార్యక్రమాన్ని ముగించుకొని క్షేమంగా తిరిగి రావాలని ఆకాంక్షించారు. 10000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేసిన రమేష్ నాయక్ ను స్వాములు సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రధానమంత్రి ఆవాస్ యోజన సర్వేను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి.

**- ఎంపీడీవోలు. ఎంపీఓ పంచాయతీ కార్యదర్శుల వి సీ లో జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి..**



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** ప్రధానమంత్రి ఆవాస్ యోజన సర్వే యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.వనపర్తి జిల్లాలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన గ్రామీణ సర్వే పై మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నుండి ఎంపీడీఓలు, ఎంపీఓ లు, పంచాయతీ సెక్రటరీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఇందిరమ్మ ఇళ్ల కొరకు ప్రజాపాలన కార్యక్రమం సందర్భంగా దరఖాస్తు చేసుకున్న కుటుంబాల నుండి ఎల్ (1) కేటగిరిలో ఉన్న వారి వివరాలు ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద ఆన్లైన్ డాటా పూర్తి చేయాల్సి ఉంది. పంచాయతీ సెక్రెటరీలు క్షేత్ర స్థాయిలో ఇంటింటికి తిరిగి ఇందిరమ్మ ఇంటి కొరకు దరఖాస్తు చేసుకున్న కుటుంబాల వివరాలు సేకరించి ఆన్లైన్ చేయాల్సి ఉందన్నారు. వనపర్తి జిల్లాలో ఎల్ (1) కింద 39,643 కుటుంబాలు ఉన్నాయి. ఇందులో కనీసం 27,205 కుటుంబాల వివరాలు అప్లోడ్ చేయాల్సి ఉంది. ఇందులో ఇప్పటివరకు 33 శాతం మాత్రమే పూర్తి కావడం పై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లాలో ఎదుల, పానగల్, పెబ్బేరు మండలాలు చివరి స్థానంలో ఉన్నాయని సంబంధిత మండల ఎంపీడీఓ, పంచాయతీ సెక్రెటరీల పై ఆగ్రహం వ్యక్తం చేశారు. రిపోర్టు చేయడంలో నిర్లక్ష్యం వహించిన పంచాయతీ సెక్రటరీలకు షోకాజ్ నోటీసులు జారి చేయాల్సిందిగా పంచాయతీ అధికారిని ఆదేశించారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన సర్వే పూర్తి చేసి జియో ట్యాగింగ్ చేయడానికి సెప్టెంబర్ 30 చివరి తేదీగా ప్రకటించడం జరిగిందన్నారు. ప్రతి పంచాయతీ సెక్రెటరీ రోజుకు 30 గృహాలను సందర్శించి సర్వే చేసి జియో ట్యాగింగ్ చేయాలని లక్ష్యం నిర్దేశించారు. నిర్లక్ష్యం చేసే వాళ్ళ పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.మండల ప్రత్యేక అధికారులు ప్రధానమంత్రి ఆవాస్ యోజన సర్వే పై ప్రత్యేక దృష్టి సారించాలని, గడువులోపల సర్వే పూర్తి అయ్యేవిధంగా చూడాలని ఆదేశించారు. రేపటి నుండి రోజు వారిగా సర్వే రిపోర్టు పంపించాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య, పి.డి. డీఆర్డీఓ ఉమా దేవి, పి.డి. హౌసింగ్ విటోభ, ప్రత్యేక అధికారులు, ఎంపీడీఓ లు, ఎంపీఓ లు, పంచాయతీ సెక్రటరీలు పాల్గొన్నారు.

# వనపర్తి జిల్లా పెబ్బేరులో మత్స్య రవాణా ప్రాసెసింగ్ కేంద్రం ఏర్పాటు...

**- స్థల పరిశీలన చేసిన జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి..**



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లాలో అంతర్జాతీయ మత్స్య రవాణా, ప్రాసెసింగ్ కేంద్రం ఏర్పాటుకు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి స్థలం పరిశీలించారు.బుధవారం పెబ్బేరు మండలం వై షాకాపూర్ గ్రామ శివారులోని సర్వే నెంబరు 163, 162, 143 లో గల పది ఎకరాల ప్రభుత్వ ఖాళీ స్థలాన్ని తహసిల్దార్ మురళి చూపించారు. అంతర్జాతీయ స్థాయిలో చేపల రవాణా, హెూల్ సేల్ మార్కెట్ యూనిట్ ను వనపర్తి జిల్లాకు మంజూరు కాగా అందుకు అవసరమైన స్థలాన్ని కలెక్టర్ పరిశీలించారు. అదేవిధంగా మహిళా సంఘాల సభ్యులకు పెట్రోల్ బంకు ఏర్పాటు కొరకు పెబ్బేరు మండలం తోమాల పల్లి శివారులో జాతీయ రహదారి పక్కన స్థలం పరిశీలించారు. సర్వే నెంబర్ 104 లో ఖాళీగా ఉన్న 30 గుంటల ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించారు. మహిళా సంఘాలకు పెట్రోల్ బంక్ లాభదాయకంగా ఉండే విధంగా అన్ని రకాలుగా అనువైన స్థలాన్ని పరిశీలిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. పెబ్బేరు మున్సిపాలిటీలో మల్లికార్జున ఫర్టిలైజర్ దుకాణాన్ని పరిశీలించిన కలెక్టర్ రైతులకు అవసరమైన యూరియాను పారదర్శకంగా అందించేందుకు వ్యవసాయ శాఖ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. పెబ్బేరు మున్సిపాలిటీలో మల్లికార్జున ఫర్టిలైజర్ షాపు ను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. షాపుకు ఇప్పటి వరకు వచ్చిన యూరియా ఎంత రైతులకు అమ్మిన వివరాలను రిజిస్టరు ద్వారా పరిశీలించారు. డి. ఎ.పి, పొటాషియం, ఇతర ఎరువుల నిల్వలను కలెక్టర్ పరిశీలించారు. యూరియా అవసరం ఉన్న రైతులకు పారదర్శకంగా యూరియా అందించేందుకు వ్యవసాయ అధికారులు ప్రణాళికలు చేసుకోవాలని సూచించారు. పెబ్బేరు, శ్రీరంగాపూర్ లో ఎరువుల అవసరాల పై వివరాలు తెలుసుకున్నారు. పెబ్బేరు తహసిల్దార్ మురళి, ఇతర సిబ్బంది కలెక్టర్ వెంట ఉన్నారు.

# దుర్గామాత అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే సతీమణి డాక్టర్ అనురాధ.



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండల కేంద్రంలో అమరేశ్వర దేవస్థానంలో ఏర్పాటు చేసిన దుర్గామాత (అమ్మవారి) విగ్రహాన్ని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ సతీమణి డాక్టర్ అనురాధ బుధవారం అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఆలయ ప్రాంగణంలో చేపట్టిన. అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, దేవస్థాన కమిటీ సభ్యులు, మహిళలు, భక్తులు, ప్రజలు, పాల్గొన్నారు.

# రూపురేఖలు మారనున్న పెబ్బేరు పట్టణం...



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** దినదిన అభివృద్ధి చెందుతున్న పెబ్బేరు పట్టణం మరింత వేగంగా అభివృద్ధి చెందినది వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కృషితో పెబ్బేరు మున్సిపాలిటీకి 15 కోట్ల రూపాయలు మంజూరైనట్లు ఎమ్మెల్యే తెలిపారు. నిధుల మంజూరీకి సహకరించిన అభివృద్ధి ప్రదాత రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. అభివృద్ధి చెందుతున్న పెబ్బేరు పట్టణం రూపురేఖలు మారనున్నాయి పెబ్బేరు పట్టణంలోని సీసీ రోడ్ల బలోపేతం డ్రైనేజీ వ్యవస్థ పార్కుల నిర్మాణం మరియు బలోపేతం పట్టణంలోని కూడళ్ల అభివృద్ధితో పాటు పట్టణాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధిపరిచేందుకు మున్సిపల్ నిధులను నుంచి 15 కోట్ల రూపాయలు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు ఈ సందర్భంగా ఈ నిధుల మంజూరీకి సహకరించిన ఇంచార్జ్ మంత్రివర్యులు దామోదర రాజనర్సింహ కి, జిల్లా మంత్రి జూపల్లి కృష్ణారావు కి వాకిటి శ్రీహరి కి, నాగర్కర్నూల్ పార్లమెంటు సభ్యులు డాక్టర్ మల్లురవి కి, వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో
పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, భూత్పూర్, కౌకుంట్ల, మిడ్జిల్, జడ్చర్ల, రాజాపూర్, మూసాపేట
వనపర్తి జిల్లా : వనపర్తి, రూరల్, కొత్తకోట, అమరచింత, పాన్‌గల్, ఖిల్లఘణపురం,
నాగర్‌కర్నూల్ జిల్లా : బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, తాడూరు, తిమ్మాజిపేట, అమ్రాబాద్
జోగులాంబగద్వాల జిల్లా : ఇటిక్యాల, ఎర్రవల్లి, ఉండవెల్లి, వడ్డేపల్లి, గట్టు

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757